ఆంధ్ర సచిత్ర వారపత్రిక
20-5-59 సంచిక నుంచీ
కొత్త ఆకర్షణ
గళ్లనుడికట్టు (పజిల్)
(క్లూ: ఆంధ్ర)

Regd. No. M. 1118

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K.NAGESWARA RAO

సంపుటం 46 సంచిక 39

సోమవారం 11-5-1959 | THE ANDHRA PATRIKA - MADRAS | 4 పుటలు 7 న॥ పై॥

శ్రీ రంగా కిసాన్ యాత్రా స్పెషల్
(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారి అనుమతి పొందినది.)
సంపూర్ణ ఉత్తరదేశ యాత్ర
7500 మైళ్లు 65 దినములు రు. 440.
14-5-59 మధ్యాహ్నము 1 గంటకు గుంటూరునుండి బయలుదేరును.
(9-5-59 నుండి మా ప్రత్యేకపు రైలుబండి గుంటూరు స్టేషనులోయున్నది).
ఆర్గనైజరు: యన్. వీరాచారి.

కుహన నినాదాలతో కేరళలో కమ్యూనిస్టుల "ప్రజామోసం"

భారత కాంగ్రెస్‌సంఘ సమావేశంలో శ్రీమతి ఇందిరాగాంధి నిశిత విమర్శ

రాష్ట్రంలో ప్రజల అసంతృప్తిని కాంగ్రెసు వినియోగించుకోవాలని అధ్యక్షురాలి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 10: "కేరళలో కమ్యూనిస్టు ప్రభుత్వం తప్పుడు నినాదాలతో ప్రజలను పెడత్రోవన పట్టిస్తోంది. అక్కడ నిర్మాణాత్మకమైన కార్యకలాపాలకు చాలా అవరోధం కల్గుతున్నది" అని కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధి ఇవాళ అఖిలభారత కాంగ్రెస్ సంఘ సమావేశంలో చెప్పారు.

కమ్యూనిస్టులను గురించి ప్రజలకు వివేకం ఉదయింపచేయడం అవసరమని శ్రీమతి గాంధి హెచ్చరించారు.

అఖిలభారత కాంగ్రెస్ సంఘం సమావేశం నేడు సప్రూభవనంలో ప్రారంభమైంది. ఇది మూడురోజుల పాటు జరుగుతుంది.

సభ ప్రారంభ మయ్యేముందు కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధి, కాంగ్రెస్‌ను ఎదుర్కొంటున్న కొన్ని సమస్యలను గురించి మాట్లాడారు. నాగపూర్ తీర్మానాలను సంచి, వాటినిసూర్తి ప్రచారం చెయ్యడానికి అయిన కార్యక్రమాన్ని గురించి అభివిడ టూకీగా ప్రస్తావించారు.

రాష్ట్రాలలో తాను సాగించిన పర్యటనాలను గురించి మాట్లాడుతూ, కేరళనుగురించి ప్రత్యేకం ప్రసంగించారు. అక్కడ నిర్మాణాత్మకమైన కార్యకలాపాలకు చాలా అవరోధాలు కల్గుతున్నాయని చెప్పారు.

"కేరళలో కమ్యూనిస్టు ప్రభుత్వం "దొంగ నినాదాలతో" ప్రజలను తప్పుదారుల్లో పెడుతున్నది" అన్నారు.

ఆ రాష్ట్రంలో తగాదా తెచ్చిపెట్టడంగాని, అరాచకాన్ని తెచ్చిపెట్టడంగాని కాంగ్రెసు ఆశయంకాదని, అయితే అక్కడ కమ్యూనిస్టులను గురించి ప్రజలలో వివేకం ఉద్భవింపచేట్లు చెయ్యడం అవసరమని శ్రీమతి గాంధీ వివరించారు.

శ్రీమతి గాంధి ఇంకా ఈలా అన్నారు: "ఇతర రాష్ట్రాలలోవున్న కేరళలోగూడా మతకోమలులయిన జనం వున్నారు. ఈమతవాదాన్ని కమ్యూనిస్టులు అక్కడ తమపార్టీ ప్రయోజనాలకోసం ఉపయోగించుకుంటున్నారు.

"కమ్యూనిస్టులంటే కేరళలో అసంతృప్తి అధికమౌతోంది. ఈ అసంతృప్తిని, కాంగ్రెస్ సక్రమ మార్గాలలో పెట్టవలసి వుంది. రాజకీయమైన స్థాయిలో అక్కడి పరిస్థితిని సిద్ధాయించుకోవలసి వుంది. అంతే గాని, పూర్తికే కమ్యూనిస్టులను తిట్టిపోసి లాభంలేదు.

"కేరళ వ్యవసాయ సంస్కరణ బిల్లులో మాటలు బాగావున్నాయి. మాటలను చూచి ఎవరు మోసపోకూడదు. ఆమాటలకు కమ్యూనిస్టు సభ్యులుచెప్పే అర్థం ఏమిటో మాత్రమే మనముఖ్యంగా పట్టించుకోవాలి. కమ్యూనిస్టులు ఏమిచేసినా, తమపార్టీని బలపరుచుకోవడం కోసమే చేస్తారు."

అస్సాంలో సరిహద్దు ప్రాంతాలలో తన పర్యటనానుభవాలను గురించి మాట్లాడుతూ, అక్కడి ప్రజలు బాగా భయభ్రాంతులై వున్నారనీ, ఆ ప్రజల కష్టాలను తగ్గించడానికి ఏమిచేస్తే బాగుంటుందో, కాంగ్రెస్‌వాదులు ఆలోచించాలని శ్రీమతి గాంధి కోరారు.

యు. పి., మధ్యప్రదేశ్‌లలో బందిపోటుల బాధ అధికంగా ఉన్నదని, యీ బాధను నివారించడాన్నిగూర్చి గూడా ఆలోచనలు చెయ్యాలని అన్నారు.

మత కలహాలను గురించి, టిబెట్టును గురించి, కాంగ్రెస్ కార్యవర్గం నిన్న ఆమోదించిన తీర్మానాలను శ్రీమతి గాంధీ అఖిలభారత కాంగ్రెస్ సంఘం సభ్యులకు చదివి విన్పించారు. టిబెట్టు మధ్య, భారతదేశం మధ్య ప్రత్యేకమైన సంబంధాలు వున్నాయని, అంగవల్లనే భారత ప్రజలు టిబెట్టుపట్ల సానుభూతి చూపిస్తున్నారని శ్రీమతి గాంధి అన్నారు. ప్రపంచ శాంతికోసం చైనాతో సహవాసంగా వుండాలి తప్పదని గూడా ఆమె చెప్పారు.

ఈ మధ్య అక్కడక్కడా జరిగిన మత కలహాలవల్ల, దేశంలో మతసామరస్యాన్ని కాపాడవలసిన అవసరం ఎంతగా వున్నదో కాంగ్రెస్ వాదులు గ్రహించ గలరనే తాము అనుకుంటున్నామని అన్నారు.

క్రిందటి అఖిల భారత కాంగ్రెస్ సంఘం సమావేశం అనంతరం చనిపోయిన పెద్దలపట్ల సానుభూతిని వ్యక్తం చేస్తూ అఖిలభారత కాంగ్రెస్ సంఘం ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

పెట్రోలియం ధరల తగ్గింపు

న్యూఢిల్లీ, మే 9: పెట్రోలియం సరుకుల ధరలలో మరికొంత తగ్గింపుకు చమురుసంస్థలు అంగీకరించవచ్చు. యీ విషయం గనులశాఖమంత్రి శ్రీ కె. డి. మాలవియా నేడు పార్లమెంటు కాంగ్రెసుపక్ష సమావేశంలో చెప్పినట్లు తెలిసింది. త్వరలో ధరల గురించి ఒక ప్రకటన జరుగుతుందనివివరించారు. బరూనీ వద్ద చమురుశుద్ధి కర్మాగారం ఏర్పాటుకు సంప్రతింపులు తృప్తికరంగా సాగుతున్నవని, కొద్దివారాలలో స్థల నిర్ణయం, పరికరాల సేకరణ, జరుగవచ్చునని తెలిపారు. బరూనీ, గౌహతి రెండుచోట్ల ఏర్పరచే శుద్ధికర్మాగారాల మూలంగా ఏటా 20 లక్షల టన్నుల క్రూడ్ ఆయిల్ ను శుద్ధిచేయవచ్చు.

మంచి వ్యక్తిత్వం అంటే...?

న్యూఢిల్లీ, మే 9: మంచి వ్యక్తిత్వం అంటే యేమిటి? వ్యక్తిత్వం నిగ్గు తేల్చే పరీక్షలకు ఎవరు హాజరు కావాలి? అనే ప్రశ్నలు లోక్ సభలో కేంద్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నివేదికపై చర్చ సందర్భంలో పాటమురించినవి.

వ్యక్తిత్వం నిగ్గు తేల్చే పరీక్షలను చూడగానే ప్రేమ పుట్టుకొచ్చే సందర్భంతో శ్రీ చపల కాంతి భట్టాచార్య పోల్చుతూండగా ఉప సభాపతి సర్దార్ హుకమ్‌సింగ్ కల్పించుకొని "అందరికీ అది అనుభవమే కానీ-కానీ అదేమిటో వివరించలేరు" అని అన్నారు.

ఐ. ఎ. ఎస్., ఐ. పి. ఎస్. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు మంచి వ్యక్తిత్వం ఉండాలని మంత్రి శ్రీ దాతార్ అనగా "మరి మంత్రులకో" అని సోషలిస్టు సభ్యుడొకరు అడిగారు.

హర్షధ్వానాల మధ్య శ్రీ దాతార్ ఇట్లా చెప్పారు: "సభలో మంత్రులకు వ్యక్తిత్వ పరీక్ష రోజూ జరుగుతూనే ఉంటుంది. మేమంతా అధ్వాన్నంగా లేమనుకుంటాను."

ప్రతిపక్ష సభ్యులలో కొందరు! ప్రశ్న?

ప్రయోగ పద్ధతిన సహకార సేద్యం అమలుకు కాంగ్రెస్ పథకం

కాంగ్రెస్‌సంఘసమావేశంలో చర్చకుప్రతిపాదన

న్యూఢిల్లీ, మే 10: రాష్ట్రాలన్నింటిలోనూ ఒక్కొక్క అభివృద్ధి కేంద్రం చొప్పున సమగ్రమైన భూమిసంస్కరణల కార్యక్రమం ప్రయోగంగా వెంటనే అమలుజరిగితే సహకార ఉమ్మడిసేద్యం క్షేత్రాలను ఏర్పాటుచేయటం సులభమవుతుందని సేవాసహకారసంఘాలను గురించి అఖిలభారత కాంగ్రెసు సభ్యులకు అందజేసిన వివరాలలో ఉన్నది.

ఇకముందు అమలులోకి తీసుకురాబోయే వ్యవసాయపద్ధతులను గురించి నాగపూర్ కాంగ్రెసు సభలలో చేసిన తీర్మానం ఏ విధంగా అమలు జరపబోయేదీ వివరణలో అఖిల భారత కాంగ్రెసు వివరించింది. ఈ వివరణ ప్రాతిపదికగా అఖిల భారత కాంగ్రెసులో చర్చ జరుగుతుంది. గ్రామీణ సహకార సంఘాలు చెయవలసిన పనులనూ, గ్రామ పంచాయతీలకూ సహకార సంఘాలకుమధ్య ఉండవలసిన సంబంధాలకూ, ప్రాథమిక గ్రామీణ సహకార సంఘాల ప్రమాణం, సహకార సంఘాలలో చేర్చవలసిన మొత్తం సభ్యులూ, వీటిలో అనధికార కార్యకర్తలకు ఉండే అవకాశం జిల్లా సహకార సంఘాలకూ, ప్రాథమిక సహకార సంఘాలకుమధ్యఉండే సంబంధాలు చేయవలసిన పనీ ఇందులో వివరించారు. ఇంకా ఇట్లా ఉన్నది:

"దేశంఅంతటా గ్రామీణ సహకార సంఘాలకు ఇతోధిక ఆర్థికసహాయం ఇచ్చి అధికారులు ఇప్పటికంటే ఎక్కువగా కృషిచేస్తేతప్ప జాతీయాభివృద్ధి మండలి నిర్ణయించినట్లు రెండవ పంచవర్ష ప్రణాళిక ఆఖరుకు సేవాసహకార సంఘాలలో మొత్తం రెండుకోట్ల మంది సభ్యులను చేర్చటం సాధ్యంకాదు. ఏదో లెఖ్ఖలలోమాత్రంకాక, నిజంగా సహకారసంఘాలు విస్తృతమయ్యేట్టు జాగ్రత్తతీసుకోవాలి. పటిష్ఠంగా ఉంచేట్టు చూడాలి. ఇంతవరకూ నామమాత్రంగా ఉంటున్న సహకార సంఘాలను పటిష్ఠంచేయటం కూడా ముఖ్యమే."

"సహకార సంఘాలకు ఇప్పటికంటే ఎక్కువ ధనసహాయం ఇవ్వవలిసిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించాలి. ఈ సంఘాలలో వాటా పెట్టుబడులనూ, డిపాజిట్లనూ ఎక్కువ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కృషి చెయ్యాలి."

ఉమ్మడి వ్యవసాయం వాయిదా పడదు

"ఉమ్మడి సహకార సేద్యంసంగతిని ప్రస్తుతానికి వాయిదా వేస్తున్నామన్న దురభిప్రాయం ఎక్కువవుతోంది. వాస్తవానికి ఇది నిజంకాదు. సేవాసహకార సంఘాలు గ్రామంలోనూ, ఇతరత్రానూ డిబ్బా తదితర సౌకర్యాలను సమీకరించగలవు. ఉమ్మడి వ్యవసాయ క్షేత్రాలు పైన వివరించిన వాటికి తోడుగా దేశంలో పుష్కలంగా ఉన్న గ్రామికులను సమీకరించి, వ్యవసాయ భర్చులను తగ్గించడం

(3 వ పేజీ చూడుడు)

ఒరిస్సా వ్యవహారం

ఎ.ఐ.సి.సి. లో మీమాంస

న్యూఢిల్లీ, మే 10: సేవాసహకార సంఘాలనుగురించిన నాగపూరు తీర్మానం అమలుచేయడం చర్చించటానికిముందు, అఖిలభారత కాంగ్రెసుసంఘసమావేశంలో నేటి పుదయం అనుకోకుండా ఒరిస్సాలో కాంగ్రెసు-గణతంత్ర పరిషత్తు మిశ్రమ ప్రభుత్వ స్థాపన ప్రస్తావన వచ్చింది.

కాంగ్రెసు సోషలిస్టు స్థాపకులలో ఒకరగు శ్రీ యస్. యమ్. మిశ్రా ఈ కలయిక కాంగ్రెసు మూల సిద్ధాంతాలకు సంబంధించి గనుక చర్చించవచ్చా? అని అడిగారు. కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరా గాంధి, శ్రీ యు. ఎన్. ఢేబర్, సమాధానమిస్తూ మిశ్రమ ప్రభుత్వ స్థాపన గురించి ఇంకా చర్చలు సాగుతున్నాయని, కనుక ఇప్పుడు చర్చించరాదని సూచించారు.

బరిస్సా ముఖ్యమంత్రి నాగపూరు తీర్మానాలు దృష్టిలో వుంచుకునే ఈ రాయబారాలు సాగిస్తున్నారని, కాంగ్రెసు మూల సిద్ధాంతాలు వారికి తెలియనివి కావని, శ్రీ ఢేబర్ చెప్పారు.

దేశంలో సిమెంటు ఉత్పత్తి పెరుగుదల

ప్రణాళిక అవసరాలకు చాలు

న్యూఢిల్లీ, మే 9: ద్వితీయ ప్రణాళికాకాలం ఆఖరునాటికి 140 లక్షల 49 వేల టన్నుల సిమెంటు ఉత్పత్తికాగలదని పరిశ్రమలమంత్రి శ్రీ మనూభాయి షా నేడు పార్లమెంటు సభలో సంఘ సమావేశంలో చెప్పారు. ఇది ప్రణాళికావసరాలకు సరిపోగలదన్నారు.

ప్రస్తుతం ఉత్పత్తి చాలా ఎక్కువైందని, ఉక్కు కొరత మూలంగా బహుశః కొనడం తగ్గివుండవచ్చునీ తెలిపారు. క్రొత్తవి నెలకొల్పటంకంటే ప్రస్తుతం వున్న ఫ్యాక్టరీల అభివృద్ధి విస్తరణ, కార్యక్రమాలకే ఎక్కువ ప్రాముఖ్యం లభిస్తుందని వివరించారు.

అంతరిక్షంలో అణ్వస్త్ర పరీక్షలు

రష్యాకు మళ్లీ ఐక్ విజ్ఞప్తి

వాషింగ్టన్, మే 9: అంతరిక్షంలో అణ్వస్త్ర పరీక్షలు నిలిపివేయాలని అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ శ్రీ నికితా క్రుష్చేవ్‌కు తిరిగి విజ్ఞప్తి చేసినట్లు కాంగ్రెస్ వర్గాలవారు చెప్పారు. పరస్పర తనిఖీ ఒప్పందానికి అంగీకరించకపోతే కనీసం ఈ పరిమిత నిషేధానికైనా అంగీకరించాల్సిందిగా కోరారని తెలిపారు.

మానవుని అంతరిక్ష యానంసాధ్యం

మాస్కో, మే 9: అంతరిక్షంలో మానవుని యానానికి సంబంధించిన సాంకేతిక సమస్య పరిష్కారమైందని భౌతిక శాస్త్రవేత్త ఆచార్య వ్లాదిమిర్ రసిఫోవ్ భావిస్తున్నారని టాస్ వార్తా సంస్థ ఇవాళ్ళ ప్రకటించింది. మాస్కోవ సోవియెట్ స్పుత్నిక్ భూమిచుట్టూ ఇప్పటికి 2,000 సార్లు తిరిగిందనీ మానవుని అంతరిక్షయానానికి అనువైనంత బరువుగా అది ఉన్నదనీ ఆచార్యరసిఫోవ్ చెప్పారు.

'నాగపూర్ తీర్మానాలు తక్షణం అమలు కావాలి'

ఆలస్యమైనకొద్దీ కష్టాలు ఎక్కువ కావచ్చునిఇందిరాగాంధి హెచ్చరిక

కాంగ్రెస్‌సంఘంలో చర్చ మొదలు

న్యూఢిల్లీ, మే 10: "నాగపూర్ కాంగ్రెస్ తీర్మానాలను అమలు జరిపించడంకోసం వెంటనే తగుచర్యలు అవలంబించాలి. ఇందులో ఆలస్యం ఎంతమాత్రం పనికిరాదు. వీటిని అమలుపరచడం ఎంత ఆలస్యం అయితే అంతగా కష్టాలను ఎదుర్కొనవలసి వస్తుంది." అని శ్రీమతి ఇందిరా గాంధి ఇవాళ అఖిలభారత కాంగ్రెస్ సంఘ సమావేశంలో హెచ్చరించారు.

"నాగపూర్ తీర్మానాలను గురించి కొన్ని విమర్శలు వింటున్నాము. ముఖ్యంగా సహకారసంఘాల ఏర్పాటు విషయంలో యీ విమర్శలు జరుగుతున్నాయి. అయితే దేశంలో బహుసంఖ్యాకులు ఈ తీర్మానాలను బలపరుస్తున్నారు.

"ఇప్పుడు ఈ తీర్మానాలలో వున్న ప్రకారం సహకార సంఘాలను పెట్టాలంటే, అందుకు సుశిక్షితులైన మనుష్యులు కావాలి. పంచాయతీలకు తగు సలహాలు ఇచ్చేందుకు, రైతులకు సరియైనదారి చూపించేందుకు, ఈ శిక్షితులు అవసరం అవుతారు. ఇవన్నీ ఆలోచించే కాంగ్రెస్ కార్యవర్గం మద్రాసులో ఒకశిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ఇందులో 100 మందికి శిక్షణ ఇస్తారు. ఈ ఒక్క కాంగ్రెస్ వారికేగాక ఈ నాగపూర్ తీర్మానాలలో విశ్వాసంవున్న కాంగ్రెసేతరులకు గూడా ఇక్కడి శిక్షణ ఇస్తారు.

"అయితే ఈ వ్యవహారంలో జరగవలసిన అసలుపనులను అన్నింటిని ప్రభుత్వాలు చేయవలసి వుంటుంది. భూములకు పరిమితులను నిర్ణయించడం, మిగులు భూములను, బంజర్లను సహకార సంఘాలక్రిందకు తీసుకురావడం, మొదలైన పనులు ఎన్నో జరగవలసి వున్నాయి. ఇవి జరిగితే, దేశంలో నుంచి ఉత్సాహం పుట్టుకు వస్తుంది."

శ్రీ పి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గ్రామాల్లోని వ్యవసాయదార్లకు పౌకర్యాలు కలిగించే నిమిత్తం సర్వార్థ సహకార సంఘాలు ఏర్పాటు చేసే సహకారం విషయంలో అపోహలను తొలగించేందుకు గ్రామ స్థాయిలో రైతులసభలు ఎర్పాటు చేయాలని సూచించారు. ఈపని కేవలం ప్రభుత్వ స్థాయిలో జరుగదనీ, కాంగ్రెసు వారు ముందుకు రావాలన్నారు. వందమంది కాంగ్రెసు వారికి సహకారంలో శిక్షణ ఇచ్చి ఒకటి రెండుజిల్లాల్లో సహకార పుద్యమాన్ని ప్రచారం చేయాలని సూచించారు.

ఆచరణలో సాధక బాధకాలను అర్థం చేసుకొనుటకుగాను ప్రయోగాత్మక సేద్య సంఘాలను ఏర్పాటు చేయాలని కూడా శ్రీ సుబ్రహ్మణ్యం సూచించారు.

సహకార సంఘాలను గూర్చి నాగపూర్ తీర్మానం అమలుకు సంబంధించిన తీర్మానముపై చర్చను ఉపక్రమిస్తూ శ్రీ సుబ్రహ్మణ్యం ఇట్లా అన్నారు.

"సహకార సేద్యంగూర్చి తీర్మానం జరిగి నాలుగు నెలలయింది. అయినా ఇంతవరకు అమలుకు సంబంధించి కించిత్ పని జరుగలేదు. వ్యవసాయ సంస్కరణలకు వ్యతిరేకులు చేస్తున్న ప్రచారమును ఎదుర్కొనుటకు కాంగ్రెసు పూనుకోవటం అవసరం. రైతులతో సమష్టిభాగ్యాతి దృక్పథంరానిదే ఉత్పత్తిని అధికం చేయటం సాధ్యంకాదు."

ఉమ్మడిసేద్యం సాముదాయక సేద్యంగా మారుతుందనే ప్రచారాన్ని ఖండిస్తూ భూమిపై వ్యక్తిస్వత్వం పోదని ప్రచారంచేయాలని సుబ్రహ్మణ్యం అన్నారు.

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టరు కట్జూ గ్రామంలోని ప్రతివారిని సహకార వ్యవస్థందరకు తీసుకొనిరావాలని చెప్పారు. గ్రామస్థులందరు పాల్గొనటానికి వీలుగా సహకార సంఘాలు చిన్నవిగా వుండాలన్నారు.

శ్రీ ఎస్. కె. పాటిల్ మాట్లాడుతూ దేశంలో ఆధికోత్పత్తికి జరుగుతున్న కృషి విఫలమైందని అన్నారు. ఎంతో ఆలోచించినమీదట కాంగ్రెసు ఆహార సమస్య పరిష్కారమునకు సహకార సేద్యం తప్పనిసరిపోయాం అనేనిర్ణయానికి వచ్చిందనీ ఇజ్రయిల్‌లో 700 కు 350 గ్రామాల్లో సహకార పద్ధతిని సేద్యం జరుగుతోందన్నారు. సేవాసహకార సంఘాలు జయప్రదం అవటానికి సుశిక్షితులైన కార్యకర్తలు కావాలని చెప్పారు.

కడెం రిజర్వాయర్ నుండి 5 వేల ఎకరాలకు నీరు

ఈ ఏటి కార్యక్రమం: 20 వ మైలు దాకా పంపులద్వారా నీరు సరఫరా

హైదరాబాదు, మే 10: ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు నిన్న కడెంలో ఈ ఏడాది కడెం రిజర్వాయరుక్రింద పొలాలకు నీరు సరఫరా చేసే విషయమై ఉద్యోగులతో సమాలోచనలు చేశారు. ఈ ఏడాది అయిదువేల యకరాలకు నీరు అందజేయడానికి, మూడునెలల పంటకు రైతులకు తగిన విత్తనములు అందజేయడానికి నిర్ణయించారు.

క్రిందటిఏడాది రెండువేల యకరాలు కడెంజలాశయంక్రింద సాగు అయినవి. కడెండానుకు గండిపడ్డాక పొలాలకు నీటిసరఫరా దెబ్బతిన్నది. ఆ డామును ఏవిధముగా పునర్నిర్మాణం చేయాలనే సందర్భంలో నిన్న మంత్రి ప్రత్యేక ప్రధాన ఇంజినీరు శ్రీ యల్. వెంకటకృష్ణయ్యర్ ప్రభృతులతో సంప్రదించారు.

క్రిందటిఏడు సాగుఅయిన 9 వేల యకరాల్లోను 15 వందలు చెరువుల క్రింద సాగుఅయినాయి. మిగత 7,500 యకరాలకు నీరుఅందివ్వాలంటే పెద్దకాలవలో 40 వ మైలువరకు నీరు ప్రవహించాలి. అది సాధ్యమైన పని కాదు. అందుకుగాను ఈఏడాది 20 వ మైలుదాకా నదినుంచి నీటిని పంపులద్వారా సరఫరా చేస్తారు. అంగువలన 5 వేల యకరాలకు మట్టుకు ఈ సాలునీరు ఇచ్చి మిగతా 2500 యెకరాలకు నీరుదగ్గరి వాగునుండి సరఫరా చేసుకు నే మార్గం వుంటే ప్రభుత్వం సహాయం చేస్తారు. జులై 1 తేదీనుండి అక్టోబరు 30 దాకా కాలవలో నీరు సరఫరా చేస్తారు. ఈ పొలాల్లో వేసే మూడునెలలపంటకు విత్తులు గూడా ప్రభుత్వం వారు సరఫరా చేస్తారు.

మంత్రితో బరిగిన సమాలోచనలో నిన్న రుసన్యూబోర్డు సభ్యులు శ్రీ యం. టి. రాజు ప్రత్యేక ప్రధాన ఇంజినీరు శ్రీ యల్. వెంకటకృష్ణ అయ్యర్, అదిలాబాదు జిల్లా కలెక్టరు శ్రీ మొహిబుల్లా ఇతరజిల్లా అధికారులు పాల్గొన్నారు.

సిద్ధాలగండి

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి, రెవిన్యూ బోర్డు సభ్యుడు శ్రీ ఎం. టి. రాజు, నీటిపారుదల ప్రధాన ఇంజినీరు శ్రీ ఎస్. ఎ. వెంకట్రామన్ ఈసెల 7-వ తేదీన

(3 వ పేజీ చూడుడు)

చౌకదుకాణాలు, గ్రాహక సహకార సంఘాలద్వారా పేదలకు బియ్యం సరఫరా

—ప్రదేశ్ కాంగ్రెస్ పథకం

హైదరాబాదు, మే 9: చిల్లరగా బియ్యం పంపిణీకిగాను ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసుసంఘం ఒక పథకాన్ని తయారుచేసి ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు ప్రధానకార్యదర్శి శ్రీ వి. బి. రాజు పత్రికాప్రతినిధులతో చెప్పారు.

ఈ పథకం ననుసరించి బీదప్రజల సౌకర్యార్థం చౌకధర దుకాణాలను, గ్రాహక (కొనుగోలుదార్ల) సహకార సంఘాలను ఏర్పాటుచేసి దుష్పరిపాలనను అరుపు చేయటానికి విజిలెన్సు సంఘాలను నియమిస్తారని ఆయన అన్నారు.

పట్టణ ప్రాంతాలలో, నిరుద్యోగం, గృహవసతి సౌకర్యాలలోపం, అవసరవస్తువుల ధరల పెరుగుదలగూర్చి ప్రదేశ్ కాంగ్రెసు తయారుచేసిన పథకమును రాష్ట్ర లఘుపరిశ్రమల అభివృద్ధి శాఖవారు పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.

ఈ పథకమును విశదంచేస్తూ అంచనా వారీ పారిశ్రామిక కార్యక్రమము ద్వారా నిరుద్యోగమును తగ్గించాలని చెప్పినట్లు శ్రీ రాజు చెప్పారు.

కోటి రూపాయల నిధి

"మొదట్లో లఘు పరిశ్రమల ఏర్పాటు, సంపద సమీకరణకు హైదరాబాదు, సికింద్రాబాదు నగరాలను ఒక యూనిట్‌గా పరిగణిస్తారు. ఈ నిర్దిష్ట కార్యక్రమం నిర్వహణకు కోటిరూపాయల నిధితో చట్టంద్వారా ఒక బోర్డును ఏర్పాటు చేస్తున్నాము. నిరుద్యోగినిర్మూలనకు గృహనిర్మాణ కార్యక్రమం కూడా ఒక సాధనం. ఇందువలన కొంత పనితెలిసినవారికి వృత్తిలభించడమేగాక గృహవసతికూడా ఎక్కువ అవుతుంది. రాష్ట్రప్రభుత్వం స్వయంపరిపాలనాధికారంగల్గినస్వగృహవసతిమండలినిఏర్పాటు చేయాలని నిశ్చయించారు. జనాభాలో నాల్గవవంతు పట్టణ ప్రాంతాలలో ఉంటున్నారు. వారిలో సాముదాయక దృక్పథం అలవరచడం అవసరం. పట్టణ ప్రాంతాలలో స్వయంసహాయ పథకం వలన కొంతవరకు ఈ లక్ష్యం నెరవేరవచ్చు" అని శ్రీ రాజు చెప్పారు.

షార్టహాండ్.టైపు.టైపిస్టు ట్రేడ్ బిజినెస్ రు. 8/-; హిందీ: రు. 8/-; తెలుగు: రు. 3; తెలుగు టైపిస్టు ప్రత్యేకం: రు. 3. పిరుసు శివంబుల్వ్వ, ట్రేడ్, ఆర్టు.

ట్రాక్టర్లు-కోలర్ పిల్లలు-పంటిగ్గ పనలు-ఫోర్డ్సన్ మేజరు, ఇతర యంత్రపరికరములకు అవసరమైన నికరమైన విడి భాగములకు మాతో సంప్రదించండి: Rajankant M. Mehta 37, Errabalu Chetty Street, Madras-1 Phone: 87973.

బి.యిడి.,డి. హైస్కూలు కోరంచేను (గుంటూరుజిల్లా) లో జూన్ 15 నుండి 1. ఒక లెక్కల బి.ఎ.బి.యిడి 2. ఒక జూనియర్ తెలుగు పండితుడు 3. ఒక జూనియర్ హిందీ పండితుడు 4. ఒక సెకండరీ గ్రేడు టీచరు కావలెను. అదనపు యోగ్యతలున్నవారికి ఎక్కువ అవకాశ మివ్వబడును. లోకల్ బోర్డు స్కూలు జీతములు యివ్వబడును.

కారస్పాండెంటు.

నోటీసు

ఇందువలన లోకులకు తెలియజేయునదేమనగా: 19-1-59 తేదీనుండి శ్రీ నిమ్మకడ్డ సత్యనారాయణ, బెజవాడ, నూరుసెంటు గాను, కొబట్టి ఆయనకు యేవిధంగాను మాకు ప్రతినిధిగా పని చేయు అధికారంలేదు. ఎవరైనాతనితో వ్యవహరించిన తమ స్వంతి పూచీపై చేయగలరు.

R. K. Bhasin,
Sole Proprietor
Rameswaram Stores (India)
DELHI.

ప్రకటన

ఇందు మూలముగా యావన్మందికి తెలియజేయుడమేమనగా నెల్లూరుజిల్లా, కావలి పంచాయతీ యేరియాలోని, 8 వ వార్డు, ఆనాలవారి వీధిలో యం ండు కోటారెడ్డి దిగుడుబావిని పంచాయతీ వారు స్వాధీనపరచుకుని చెరుడుబావిగా మార్చుదలయునని యున్నారు. అట్లు జరుపుటలో ఆక్షేపణయున్న యెడల, భావికి సంబంధించినవారు, కావలి పంచాయతీ ఆఫీసుకు ఈ ప్రకటన తేదీ మొదలు వారంరోజులలోపల వచ్చి విషయములు తెలియజేయవలెను. అట్లు తప్పిన యెడల, సదరుభావిని పంచాయతీవారు స్వాధీనపరచుకుని దానిని చెరుడు భావిగా మార్చెదరు.

(సం.) కె. భాస్కరరావు.
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్
కావలి పంచాయతీ.

భారత ప్రభుత్వము
డీసస్ ఫిషింగ్ సెషన్, బొంబాయి

30-5-59 తేదీవరకు యీ క్రింది 4 శాశ్వతిక ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుచున్నవి. (కానీ చాలాకాలం పొడవబడ్డును) మెకానిక్; బొంబాయి కొచ్చిన్, టూటుకోరిన్, విశాఖపట్నం. జీతం రు. 250-500 మరియు సెంట్రల్ గవర్నమెంటు రెట్లలో అలవెన్సులు. అభ్యర్థులకు కనీసము అయిదు యేండ్లు మెకానికల్ ఇంజనీరింగు, వర్క్షాపులలో అప్రెంటిస్ చేసియుండవలెను లేక మెకానికల్ ఇంజనీరింగు డిగ్రీ లేక డిప్లొమాహోల్డర్, రెండుయేండ్లు ప్రాక్టికల్ అనుభవము పొందవలెను లేక డీసెల్ డ్రైవర్ గా! లేక II వ తరగతి I. M. V. సర్టిఫికేటుహోల్డర్, రిపోర్టులు ప్రాయుటకు తగినంత విద్యనుండవలెను. షెడ్యూల్డు కులములవారికు ప్రత్యేకత. అవసరమైన యోగ్యతలుగల యితర అభ్యర్థులుకూడా ఆలోచనకు తీసికొనబడుదురు. ఇతర వివరములు కావలసిన, సూపరింటెండింగు ఇంజనీరు, గవర్నమెంటు ఆఫ్ ఇండియా, డీసస్ ఫిషింగ్ స్టేషన్ 3 వ ఫ్లోర్, బోటా వాలాఛేంబర్సు, సర్. పి. ఎం. రోడ్ బొంబాయి-1 వారికి వ్రాయవలెను. అభ్యర్థులు, ఎన్నుకొనబడినయెడల తాము యే ప్రదేశాన్ని యెన్నుకొనేది స్పష్టంగా వ్రాయవలెను. DA. 576(5)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ

విద్యార్థి వేతనములు 1959-60

షెడ్యూల్డు కులములు: షెడ్యూల్డు జాతులు, హరిజన క్రైస్తవులు, బిరుక్త జాతులు తదితర వెనుకబడిన తరగతులు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంఘిక సంక్షేమశాఖవారిచే 1959-60 సంవత్సరములో షెడ్యూల్డు కులములు, షెడ్యూల్డు జాతులు, హరిజన క్రైస్తవులు, బిరుక్త జాతులు తదితర వెనుకబడిన జాతుల తాలూకు, ప్రాథమిక, టెక్నిక్, ఉన్నత పాఠశాలలలోను, మరియు కళాశాలలలోను విద్యనభ్యసించుచున్న విద్యార్థులకు విద్యార్థి వేతనములు Scholarship మంజూరు చేయబడును. దరఖాస్తులు 15-7-59 వ తేదీ లోపలగాని, అంతకు ముందుగాని చేరునట్లు తమ యా విద్యాసంస్థల అధికారులద్వారా పంపబడవలెను.

నిర్ణీత దరఖాస్తు ఫారములు యా శాఖా డైరెక్టరు కార్యాలయము నుండిగాని, లేక తమ యా విద్యా సంస్థల అధికారుల నుండిగాని లేక ఆంధ్ర ప్రాంతంలోని అయా జిల్లాల కలెక్టరుల నుండిగాని ఉచితముగా పొందవచ్చును.

పూరించు ఫారములు తెలంగాణా ప్రాంతములోని అయా విద్యాసంస్థల అధికారులనుండిగాని, జిల్లా విద్యాశాఖాధికారి నుండిగాని, స్పెషల్ సాంఘిక సర్వీస్ ఆఫీసరు మరియు సోషల్ సర్వీస్ ఆఫీసర్ నుండిగాని ఉచితముగా పొందవచ్చును.

(సం) ఎస్. రామేశన్,
సాంఘిక సంక్షేమశాఖా డైరెక్టరు,
ఆంధ్రప్రదేశ్.

పంచాయతీ అధ్యక్షుని తొలగింపు

హైదరాబాదు, మే 9: నెల్లూరు జిల్లా గుడిమల్లం పంచాయతీ అధ్యక్షుడు పదవినుండి శ్రీ కె. సుబ్బయ్యను తీసివేస్తూ ప్రభుత్వం ఉత్తర్వు జారీచేసారు.

మరణం

2-5-59 తేదిన పరమపదించిన మా తండ్రిగారు, రావుబహదూర్ టి. భగవంతయ్య (86) (రిటైర్డు కలెక్టర్ & డిస్ట్రిక్టు మేజిస్ట్రేటు) ప్రముఖ ప్రజాసేవకులు, పౌరోషిక సంస్కర్తవారి చిరస్మరణీయ చిహ్నంగా.

వారి ఆత్మకు శాంతి కలుగునాక.

వారి పుత్రులు డా॥ టి. జి. భగవత్, మద్రాసు, టి. ఆర్. భగవత్, జనరల్ మేనేజరు, ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్, మచిలీపట్నం.

జ్యోతిషం

ఐదుప్రశ్నలు వ్రాసి కవరులో పేపిమీరు నీలు పేసి పంపిన కవరు విప్పకనే పరిణామ ఫలితములు వ్రాసి మీ కవరులో పంపి చేస్తి. వి. పి. చేయుటకు రు. 2/-

శ్రీ దేవీ ప్రచురణ, బెంగుళూరు—2.

శేషారెడ్డి హైస్కూలు, బేతంచెర్ల (కర్నూలు జిల్లా)

"కావలెను - ఒక సైన్సు; ఒక లెక్కల బి. యిడి లు; ఒక విద్యార్థి జూనియర్ తెలుగు పండితుడు. పర్సెంటేజ్ వేకన్సీలు. జీతము: డి. ఏ. గవర్నమెంటు స్కేలు. బి. యిడి పరీక్షలో కూర్చున్నవారు మరియు గ్రాడ్యుయేట్సులు కూడ దరఖాస్తులు 1-6-59 తారీఖులోపల కరస్పాన్డెంటుగారికి పెట్టవలెను. డి. యి. ఓ. కర్నూలుకు దరఖాస్తుకాపి కూడ పంపవలెను.

ఇ. కె. వెంకటేశం,
కరస్పాండెంటు.

ప్రకటన

ఇందుమూలముగా యావనుమందికి తెలియజేయడమేమనగా, మా తండ్రి కర్రి లింగన్నకు మామూరు 65 సం॥ లు వయస్సు, దురలవాటులకులోనై మానవిభ కృపు ఆస్తులు మా నిమిత్తము లేకుండా మా సంతకములు, లేకుండా ఇతరులకు అన్యాక్రాంతము చేయుటకు ప్రయత్నించుచున్నట్లు తెలియుచున్నది. అట్లు అవిభక్తపు భూములుగాని, ఉప్పు అడ్డలుగాని, క్రయములు వ్రాయించుకున్నా, తాకట్టుపెట్టినా, బుణములు ఇచ్చినా మైనరుతీరినా మా సంతకములు లేకుండా ఎవరు ఎట్టివర్యలు జరిపించుకున్నా దానికి మేము ఎట్టిబాధ్యులము కాము. అడబ్బుకు వారే నష్టపోగలరని కూడా తెలియజేయుచున్నాము. కర్రి రాజారావురెడ్డి, నాపడా గ్రామము, పెద్దకల్లి తాలూకా, శ్రీకాకుళంజిల్లా, నాపడా, 26-4-59.

పెండరు ప్రకటన

కాకలూరు తాలూకా కొర్రగుంటపాలెం పంచాయతీ యేరియాలోని క్యాంపెల్ కెనాల్ నుండి జిల్లాబోర్డు మెటల్ రోడ్డువర్కు నున్న మట్టిరోడ్డుకు కంకర వేయుటకు నీలు పేయబడిన టెండర్లు 22-5-59 వ తేదీన శుక్రవారముగోజు సాయంత్రము 4 గం. పంచాయతీ ప్రెసిడెంటుగారిచేత తీసికొనబడును. సదరు తేదీన 4 గం. 30 నుకు టెండర్లు టెండరుదారుల యెదుట తెరువబడును. టెండరు డిపాజిట్లు చెల్లించిన రసీదు అప్లికేషనుకు జతపర్చవలెను. టెండరుదారులు, పని వివరములు పంచాయతీ ఆఫీసునందు తెలుసుకొనవచ్చును.

గోడ్డుపని ఎస్టిమేటు మొత్తం రు 9,800 లు
డిపాజిట్టు రు 490 లు

మచ్చుల సాంబయ్య, ప్రెసిడెంటు
పంచాయతీ ఆఫీసు,
కొర్రగుంటపాలెం, 8-5-59.

టెండరు నోటీసు

ఈ క్రింద కనుపరచబడిన పనులకు గాను, ఈ క్రింద చేవ్రాలు చేయబడిన వారిచే, కావలి పంచాయతీ ఆఫీసులో తేది 15-5-59 సాయంత్రము 4 ఘంటల వరకు నీలు టెండర్లు తీసుకొనబడును. సదరు టెండర్లు అదేరోజు సాయంత్రము 4-15 ఘంటలకు తెరువబడును. టెండరు దారుడు రు 100 కి రు. 5/- లు వంతున ధరావతు కట్టవలెను. ధరావతు కట్టిన రసీదు టెండరుతోటి జతపరచి పంపవలెను. ఇతర విషయములు పంచాయతీ ఆఫీసుపని చేయుకాలములో తెలుసుకొనవచ్చును.

1. పంచాయతీ బస్సు స్టాండులో కొట్లు కట్టుట ఎస్టిమేటు రు. 5900/-

2. పంచాయతీ బస్సు స్టాండులో రెస్టురెంటు కట్టుట—ఎస్టిమేటు రు. 7100/-

(సం) కె. భాస్కరరావు.
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు
కావలి పంచాయతీ. 6-5-59.

రాష్ట్రంలో భవన నిర్మాణ కార్యక్రమం

ఉద్యోగులతో శ్రీ జె. వి. నరసింగరావు చర్చ

హైదరాబాదు, మే 7: రాష్ట్రంలో భవన నిర్మాణ కార్యక్రమం సకాలంలో సక్రమంగా అమలు జరిగే విషయమై నీటి పారుదల, భవనాలు, విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ కె. వి. నరసింగరావు ఇవ్వాళ సచివాలయంలో చర్చలు జరిపారు.

పి. డబ్ల్యు. డి. కార్యదర్శి శ్రీ ప్రసాద్, విద్యాశాఖ కార్యదర్శి శ్రీ శ్రీనివాస్, భవనాల చీఫ్ ఇంజనీరు శ్రీ బాబు ప్రసాద్, వైద్యశాఖల డైరెక్టరు మేజరు కె. యన్. రావు, ప్రజారోగ్య డైరెక్టరు డాక్టరు సి. ఆర్. నాయుడు సాంకేతిక విద్యా డైరెక్టరు శ్రీ మూర్తి, వ్యవసాయ కార్యదర్శి శ్రీ జగ్ జీవన్ నంద్, పరిశీలకుల డైరెక్టరు శ్రీ అనిల్ జే దర్పలలో పాల్గొన్నారు.

"భవన నిర్మాణం అనుకున్న కార్యక్రమం ప్రకారం జరిగి పోతోంది. కేంద్రం తగినంత ఉక్కు కోటా ఇవ్వకపోతే పని జోరును తగ్గించవలసి వస్తుంది. కేంద్ర ప్రభుత్వం ఆస్పత్రులు, పాఠశాలలు, పారిశ్రామికవాడలు, గిడ్డంగుల నిర్మాణమునకు రాష్ట్రప్రభుత్వం తలపెట్టిన కార్యక్రమాన్ని గమనించగలదని ఆశిస్తున్నాను" అని శ్రీ నరసింగరావు చెప్పారు.

ఆంధ్ర సారస్వత పరిషత్ పరీక్షలు

రుసుము చెల్లించే గడువు పొడిగింపు

హైదరాబాదు, మే 6: ఆంధ్ర సారస్వత పరిషత్తు పరీక్షా కార్యదర్శి ఇల్లా వ్రాస్తున్నారు:

"1959 జూన్ 5 లో జరుగనున్న పరిషత్ పరీక్షా రుసుములు తీసుకు నేగడువు ఏప్రిల్ రూ సాంతమువరకేనని ప్రణాళికలో ప్రకటితము చేశాం. కాని కొందరు భాషాభిమానులు పరిషత్తు కార్యకర్తలు గడువును పొడిగించవలసిందిగా కోరినప్పుడు. అందుచేత ఈ నెల 15 వ తేదీ వరకు రుసుములు స్వీకరించబడును. అపరాధ రుసుముతో 15 నుంచి 20 వరకు అదనంగా అర్థరూపాయతో తీసుకొనబడును. పరీక్షలు జులైనెలలో జరుగును. తేదీలు తరువాత ప్రకటింపబడును."

దొంగసారా బట్టీలపై పోలీసుల దాడి

8 మంది అరెస్టు

హైదరాబాదు, మే 9: సికింద్రాబాదులో నిన్న పోలీసులు మహంకాళి పోలీసు స్టేషన్ సబ్ ఇన్స్పెక్టరు నాయకత్వంలో మార్కెటు ప్రాంతంలోనూ, ఇంకా ఇతర ప్రదేశాల్లోను దాడిచేసి కల్లు గీతలను దొంగసారాయిని పట్టుకొని, 8 మందిని కస్టడీలోకి తీసుకొన్నారు. తరువాత వారిని జామీనుమీద వదిలి పెట్టి అభియోగాన్ని ఆబ్కారీ శాఖకు బదిలీచేశారు.

నిన్నటిరోజున సటాబాదు ఆడుతున్నారనే అనుమానంమీద ఇంకో నలుగురినికూడా పోలీసులు అరెస్టు చేశారు. కొంతడబ్బు, జూదపు పరికరాలు కొన్ని పోలీసులకు వశమయ్యాయి.

సెంట్రల్ ఇంటిలిజెన్సు బ్యూరో

డిప్యూటీ డైరెక్టరుగా శ్రీవిజయరంగం

హైదరాబాదు, మే 6: పోలీసు కమిషనరు శ్రీ ఎస్. విజయరంగంను సెంట్రల్ ఇంటలిజెన్సుబ్యూరోడిప్యూటీ డైరెక్టరుగ నియమించారు. శ్రీ విజయరంగం మొదట న్యూఢిల్లీ వెడతారు. అక్కడనుంచి వారిని మద్రాసులో డిప్యూటి డైరెక్టరుగ నియమిస్తారు.

అనంతపురం డి. ఐ. జి. శ్రీ కల్యాణరావును హైదరాబాదు పోలీసు కమిషనరుగ నియమించారు.

డిప్యూటీ కమిషనర్ (ట్రాఫిక్) శ్రీ మోల్ హోత్రాను అనంతపురంలో డి. ఐ. జి. గ వేశారు.

శ్రీ విజయరంగం గత రాంతేళ్ళనుండి సిటీపోలీసు కమిషనర్ గ పనిచేస్తున్నారు. అంతకుముందు డి.ఐ. జి, సి. ఐ.డి,గ పనిచేశారు. ప్రస్తుతం చూరగొన్న ఉద్యోగి. స్పెషల్ బ్రాంచి పోలీసు డిప్యూటీ కమిషనర్ శ్రీ ఆర్. బి. నారాయణస్వామి న్యూఢిల్లీ, సెంట్రల్ ఇంటలిజెన్సు అసిస్టెంటు డైరెక్టరుగానియమించారు. మూడేళ్ళనుండి వీరు డిప్యూటీ కమిషనర్ గ వుంటున్నారు. అటలయందు అభిరుచి వున్న పోలీసు ఉద్యోగి వీరు.

వివాదాలు మాని భాషల వికాసానికి కృషిచెయ్యండి

ప్రధాని శ్రీ నెహ్రూ సలహా

న్యూఢిల్లీ, మే 9: భాషావివాదాలతో శక్తిసామర్థ్యాలను వ్యర్థంచేయకుండా, తమతమ అభిమానభాషల వికాసానికి శక్తిసామర్థ్యాలను వినియోగించవలసినదిగా తొమ్మిదవ అఖిలభారత రాష్ట్రభాషా ప్రచార సమ్మేళనాన్ని ప్రారంభిస్తూ ప్రధాని శ్రీ నెహ్రూ సలహా చెప్పారు.

ఇంతోభాషను చెడగొట్టి ఒక భాష అభివృద్ధిచెందుతుందనే వాదన అర్థంలేని వాదనఅని, ఒకభాష సహజ పోటవాన్నిబట్టే వికాసం పొందుతుందనీ శ్రీ నెహ్రూ వివరించారు. వాదోపవాదాలతో శక్తిసామర్థ్యాలనువృధాచేసే బదులు వివిధ భాషల అభిమానులూ ఆయాభాషల వికాసానికి కృషిచెయడం అవసరమన్నారు.

స్వరాజ్యం వచ్చిన తరువాత హిందీ భాష వికాసానికి జరిగిన కృషి సంగతిని శ్రీ నెహ్రూ ప్రస్తావించి, హిందీ సత్వరంగా అభివృద్ధి చెందుతున్న మాట నిజమే అయినా, రూపంలో నే కాక ఇతర విభాగాలకూడా సజీవభాషగా హిందీ రూపొందడం అవసరమన్నారు. ఇంకా కొంతకాలానికి బహుశా ఒకఇరవై అయిదు సంవత్సరాల తరువాత భాషా వాదోపవాదాలన్నీ సమసిపోతే వస్తుతఃగలపోటవాన్నిబట్టే హిందీభాషా, హిందీ సారస్వతమూ దేశంలో నిలనిల్లగలుగుతవని శ్రీ నెహ్రూ చెప్పారు. భాష అనేది ఒకవ్యక్తి దుస్తులవంటిది. భావాలు నుంచివికాశపోతే ఎంతమంచి దుస్తులు ధరించినా ప్రయోజనం లేదు. అదే విధంగా మంచిభావాలులేకపోతే భాష ఎంత సుందరమైనదైనా ప్రయోజనం లేదన్నారు.

దక్షిణభారతంలో హిందీభాష వ్యతిరేకత సంగతిని ప్రస్తావించి "హిందీకి వ్యతిరేకంగా కొన్ని వాదాలయితే విని పిస్తున్నవి. మరి నేను అక్కడికి వెళ్ళి వస్తుంటేల్లా అక్కడి ప్రజలు త్వరితగతిన హిందీ నేర్చుకుంటున్నట్టు చూస్తున్నాను" అని శ్రీ నెహ్రూ చెప్పారు. ఇకముందుకూడా అంతత్వరగానే దక్షిణాదిలోని ప్రజలు హిందీ భాషా భ్యాసం కొనసాగిస్తే అనతికాలంలోనే ఆ విషయంలో ఉత్తరాది ప్రజలను దక్షిణాది ప్రజలు అధిగమిస్తారన్నారు.

హిందీభాష వ్యాప్తికి రాష్ట్రభాషా ప్రచారసమితి చేస్తున్న కృషిని శ్రీ నెహ్రూ ప్రశంసించారు.

అధికారభాషా వ్యాప్తికి జరగాల్సిన కృషి

దేశమంతటా వినియోగపడే భాషగా ఇంగ్లీషును ఇకముందు కూడా చలామణిలో వుంచితే వివిధ రాష్ట్రాల మధ్య స్నేహ సంబంధాలు ఎక్కువపుట్టలేవనే ఆలోచనకు దేశంలో బలం తగ్గుతున్నట్టు తోస్తున్నదని సభాధ్యక్షుడు లోక్ సభ సభాపతి శ్రీ ఎమ్. అనంతశయనం అయ్యంగార్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ అధికారభాష స్థానాన్ని ఇంగ్లీషు కోల్పోయే అవకాశం ఉన్నదికనుక ఆ స్థానాన్ని హిందీ ఆక్రమించటం అవసరమన్నారు. ఆయా ప్రాంతాలలోని పరిస్థితులకు అనుగుణంగా హిందీభాష వికాసానికి కృషి చెయ్యాలన్నారు. ఇంకా త్వరితగతిన పని చెయ్యడానికి వీలుగా "రాష్ట్రభాషా ప్రచార సమితి" దక్షిణ భారత హిందీ ప్రచారసమితి వంటి అనధికార సంస్థలకు ఇతోధికంగా ధన సహాయమివ్వవలసినదిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. హిందీ వాడుకలో ఉన్న ప్రాంతాలలో విధిగా నేర్చుకోవలసిన హిందీ, ఇంగ్లీషులతో పాటు మూడవ భాషగా దక్షిణభారత భాషలలో ఒక దానిని కాక సంస్కృత భాషను మూడవభాషగా చేర్చితే బాగుంటుందని సూచించారు. హిందీ నేర్చుకొనే విషయంలో దక్షిణాదివారు ఎదుర్కొనే చిక్కులను ఉత్తరాది ప్రజలకు అర్థం అయ్యేందుకు ఉత్తరాదివారు దక్షిణాది భాషలలో ఒకదానిని నేర్చుకోవాలనే పద్ధతి తనకు సంతృప్తికరంగా లేదన్నారు. కొంతకాలంపాటు ఈ ఉభయ ప్రాంతాలలోని హిందీ విద్యార్థులకు ప్రారంభ దశలో వారికి తగిన ప్రమాణాలను నిర్ణయించే పద్ధతి సమంజసంగా ఉంటుందన్నారు. హిందీ మాతృభాషగా కల వారికి ఎక్కువ మార్కులు రావాలని నిర్ణయించవచ్చునన్నారు. హిందీ తరగతి భాషలలో ఉత్తమ గ్రంథాలకు భారతి ప్రభుత్వం బహుమతులను నిర్ణయించడం సమంజసంగా ఉన్నదన్నారు.

ఇంగ్లీషు వాడకం: గోపాలరెడ్డి సూచన

భారతీయ భాషల అభివృద్ధికి చెరుపు జరుగకుండా ఇంగ్లీషుభాష సౌకర్యాలను ఇకముందు కూడా మనం వినియోగించుకోవాలని అహ్మదాబాద్ సంఘం అధ్యక్షుడు, కేంద్రప్రభుత్వ రెవెన్యూ, పౌర వ్యవహారాలశాఖ మంత్రి డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి చెప్పారు. హిందీ లిపిని సులభంచేసే పని త్వరగా జరగడం అవసరమన్నారు.

హిందీభాష అభ్యున్నతికి చేసిన కృషికి శ్రీ కాకాసాహెబ్ కలేకర్ కు మహాత్మా గాంధీ అవార్డు రు. 1,501 ఈ సభలో బహూకరించారు.

దొంగనోట్లు దగ్గర ఉంచుకున్న నేరం

క్రింది కోర్టు వేసిన శిక్షపై హైకోర్టులో రివిజన్ దరఖాస్తు

హైదరాబాదు, మే 6: ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇకషన్ న్యాయమూర్తి శ్రీ డి. మునికన్నయ్య క్రిమినల్ రివిజన్ పిటిషన్ పైన సగ్గిళ్ళ సత్యనారాయణ అనే వానిని జామీను మీద విడుదల చేయాలని వుత్తర్వు చేశారు. దొంగనోట్లు దగ్గరవున్నందుకు సత్యనారాయణ మీద పంగల్లు పోలీసులు కేసుపెట్టారు.

దొంగనోట్లు దగ్గరవున్నంతమాత్రాన అది నేరం కాదని అర్జీదారుని తరపు న్యాయవాది వాదించారు.

పోలీసులు ఆరోపించిన నేరం: సత్యనారాయణ ఒక బాకీదారుకు 80 పదిరూపాయల దొంగనోట్లను మంచి నోట్లుగ చలామణి చేయటానికి యత్నించాడు, అయితే అవి దొంగనోట్లు అని గుర్తించి డబ్బు పుచ్చుకోవలసిన వారు వానిని నేరస్థునికి వాపసు ఇచ్చివేశారు. ఈ సమాచారం తెలిసి వరంగల్లు పోలీసు ఇన్స్పెక్టరు ఆ నోట్లను నేరస్థునిదగ్గర పట్టుకున్నారు. అసిస్టెంటు సెషన్సుజడ్జి నేరస్థునికి ఐ. పి. సి 489, 489 (సి) కిక్రింద మూడేళ్ళు కఠినశిక్ష విధించారు, అప్పీలులో సెషన్సుజడ్జి దొంగనోట్లు దగ్గర వున్నందుకు వేసిన శిక్ష ఖాయంచేశారు. దొంగనోట్లను మంచినోట్లుగ చలామణీ చేసిన నేరాన్ని కొట్టివేశారు."

దానిమీద హైకోర్టులో దాఖలు చేసుకున్న క్రిమినల్ రివిజన్ దరఖాస్తులో మొదటినేరం (శిక్షన్ 489) కొట్టివేసినందున తనకు అవి దొంగనోట్లు అని తెలుసుకనవటానికి ఆధారం లేదని నేరస్థుడు వాదించాడు.

అర్జీదార్ల తరపున శ్రీ అడవి రామారావు హాజరయ్యారు.

కార్పొరేషన్ల విలీనం

సికింద్రాబాద జిల్లా కాంగ్రెసు వ్యతిరేకత

హైదరాబాదు, మే 8: హైదరాబాదు ప్రజలకు ఇష్టంలేనందున సికింద్రాబాదు కార్పొరేషన్ను హైదరాబాదుతో కలుపవద్దని సికింద్రాబాదు జిల్లాకాంగ్రెసు కార్యవర్గం రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

ఈవిజ్ఞప్తిలో సికింద్రాబాదు, హైదరాబాదు కార్పొరేషనులవిలీన ప్రతిపాదనకు కార్యవర్గం తమ తీవ్ర అసమ్మతిని కూడా వ్యక్తంచేశారు.

మచ్చుపురిలో హత్య

భీమవరం, మే 6: ఇక్కడికి 10 మైళ్ళలో ఉన్న మచ్చుపురి గ్రామనివాసి దాపూరి పుంతరాజును ఎవరో కత్తితో పొడిచి చంపారు. కేవాన్ని పరిశీలకు ఇక్కడి ప్రభుత్వ అసుపత్రికి తీసుకువచ్చారు. వీరవాసరం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఆపూళ్లో తగాదాలు యీ హత్యకు కారణం అయి ఉంటుందంటున్నారు. (స్వ. వి.)

ఉపాధ్యాయుల నియోజకవర్గం

ప్రభుత్వంకొత్త వుత్తర్వు

హైదరాబాదు, మే 8: ఆంధ్రప్రదేశ్ శాసనపరిషత్ ఉపాధ్యాయుల నియోజకవర్గంలో ఓటర్లుగ చేర్పిన చెల్చనిచ్చిన సెకండరీ పాఠశాల హోదా తగ్గిన విద్యాసంస్థల జాబితాను 1957 నవంబరు 28 తేదీ గెజెటులో ప్రకటించినట్లున్నారు.

హైదరాబాదు రాష్ట్ర అధ్యాపకుల యూనియన్ విన్నపం పురస్కరించుకుని 6 వ తరగతినుండి 7వ తరగతివరకు అన్ని మిడిల్ స్కూల్ తరగతులను నడిపే తెలంగాణాలోని ప్రైమరీమిడిల్ స్కూళ్ళనుకూడా జాబితాలో చేర్చి 1958 జులై 31 న ఆంధ్రప్రదేశ్ గెజెటులో ప్రకటించారు.

అయితే 1959 జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలల్లో ఉపాధ్యాయుల నియోజకవర్గం ఓటర్ల జాబితాల వార్షిక సంస్కరణ జరిగినప్పుడు పైన తెల్పిన విద్యాసంస్థలు తమ చేర్పును తొలంగాణా ఉపాధ్యాయుల నియోజకవర్గం ఓటర్ల జాబితాలో సమోదు చేయించుకోనుటకు శ్రద్ధ వహించలేదు. ఇప్పుడు ఓటర్లుగా నమోదుకావలసిన ఉపాధ్యాయులు ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసరుఅయిన హైదరాబాదు కలెక్టరు పి. ఎక్స్ రూపాయి నాన్ జుడిషియల్ స్టాంపుతో 9 వ నంబరు ఫారంద్వారా ఓటరుగా నమోదుకావచ్చును. ఈ ఫారములు ఉచితంగా ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసరు కార్యాలయంలో లభిస్తాయి.

సహకార పద్ధతిని బస్సు సర్వీసు

నాగార్జున ప్రాజెక్టు మండలి ఆలోచన

హైదరాబాదు, మే 9: నాగార్జున సాగర్ వద్ద ఇనతల ఒడ్డునుంచి అవతల ఒడ్డుకు ప్రయాణీకుల సౌకర్యార్థం సహకార వ్యవస్థపై బస్సులు నడిపించే విషయం నాగార్జున సాగర్ నిర్వాహక మండలివారి ఆలోచనలోవుంది. ఈ సందర్భంలో నాగార్జునసాగర్ నిర్వాహక మండలి పరిపాలకుడు శ్రీ ఎస్. చక్రవర్తి సహకారసంఘాల సంయుక్త రిజిస్ట్రారు శ్రీ జి. చంద్రశేఖరం, డాము ప్రధాన ఇంజినీరు శ్రీ జఫరాలీ ఈ మ్యూ సమాలోచనలు చేశారు.

1960 మార్చితో డాముగోడ కొండ ఎత్తు లేచేసరికి మునిగిపోయే గ్రామాల ప్రజకు సౌకర్యాలు కూర్చడానికి నిర్వాసితుల సహకార సంఘాన్ని ఏర్పరచే విషయం గూడా ఆలోచించారు.

డాము నిర్మాణ స్థలంలో పనిచేసే పనివారి కొందరికి ఆహార ధాన్యాలు, అవసర పదార్థాలు సహకార సంఘాల ద్వారా బాహాళ్యంగా సరఫరాచేసే విషయంకూడా యోచించారు.

విద్యార్థులలో విద్యాప్రమాణం తగ్గడానికి కారణాల దర్యాప్తు

లోకసభలో దాతార్ వెల్లడి: సర్వీస్ కమీషన్ నివేదికపై చర్చ

న్యూఢిల్లీ, మే 9: కేంద్రప్రభుత్వ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల విద్యాపాటవం తగ్గడానికిగల కారణాలసంగతిని విద్యాశాఖ, రాష్ట్రప్రభుత్వాలూ, విశ్వవిద్యాలయాల సహకారంతో దర్యాప్తు జరిపిస్తున్నామని లోకసభలో దేశీయాంగవ్యవహారాలశాఖలో మంత్రి శ్రీ బి. ఎన్. దాతార్ ఇవ్వాళ్ళ చెప్పారు.

అభివృద్ధి పథకాల డబ్బును తగ్గించి పొదుపరిపాలనా వ్యయాన్ని ఎక్కువ చేసినట్లు ప్రభుత్వంపై ఇప్పటికే ఆరోపణలు ఉన్నవి కనుక తాత్కాలిక ఉద్యోగులందరిని కేంద్ర ప్రభుత్వం ఖాయం చేయడం సాధ్యంకాదని 1957-58 వ సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం పబ్లిక్ సర్వీస్ కమీషన్ నివేదికపై చర్చకు సమాధానంలో శ్రీ దాతార్ చెప్పారు. తాత్కాలిక ఉద్యోగుల సౌకర్యానికి కొన్ని యేర్పాట్లు జరిగిన వనీ, ఉద్యోగాలలోకి షెడ్యూలు తరగతులూ, షెడ్యూలు జాతుల అభ్యర్థులను తగినంతమందిని తీసుకోవడం లేదనే విమర్శసంగతిని ప్రస్తావించి ఆ అభ్యర్థుల సందర్భంలో సాధారణ నిబంధనలను ప్రభుత్వం కొంత సవరించిందనీ, కేవలం షెడ్యూలు తరగతుల అభ్యర్థులు అనే కారణానే విద్యా యోగ్యతల నిమిత్తం లేకుండా అభ్యర్థులను తీసుకోలేదనీ వీలు లేదనీ శ్రీ దాతార్ వివరించారు.

సాంకేతిక శిక్షణపొందిన వారి పేతనాలు ఇప్పటికే కొంత బాగా ఉన్నవనీ వాటిని ఇంకా ఎక్కువ చేయడం సాధ్య మేమో కేంద్ర వేతనాల విచారణ సంఘం పరిశీలిస్తోందనీ మంత్రిచెప్పారు.

కేంద్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రజల గౌరవాన్ని పొందవలసిందేనని శ్రీ సుధీర్ చేసిన విమర్శచాలా అసమంజసంగా ఉన్నదని శ్రీ దాతార్ అన్నారు. కేంద్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ తన పనిని ప్రశంసనీయంగా చేస్తోందన్నారు.

అంతకుముందు ఈ నివేదికను లోక్ సభలో చర్చకు ప్రతిపాదిస్తూ విద్యార్థుల విద్యాపాటవం తగ్గకుండా తగు జాగ్రత్తలు వహించవలసినదిగా విశ్వ విద్యాలయాలకు శ్రీ దాతార్ విజ్ఞప్తిచేశారు.

వ్రాత పరీక్షలకు హాజరైన అభ్యర్థుల విద్యాపాటవమూ తనఎదుట హాజరైన విద్యార్థుల విద్యాపాటవాలనూ చాలా తగ్గిందని ఈ నివేదికలో కేంద్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేర్కొన్నది. విద్యా ప్రమాణాలు తగ్గకుండా విశ్వ విద్యాలయాలు జాగ్రత్తపడడం అవసరమని సూచించడం జరిగింది.

కొంతమంది అభ్యర్థులకు కొంత శిక్షణయేర్పాటు చేయడం ద్వారా ఈ లోపాలను నివారించవచ్చునని కేంద్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చేసిన విజ్ఞప్తుల సంగతిని శ్రీ దాతార్ ప్రస్తావించి ఐ. ఎ. ఎస్. ఐ. పి. ఎస్. పుర్యోగాల అభ్యర్థులకు కూడా ఇప్పటికే శిక్షణ ఇప్పిస్తున్నారనీ స్వల్పకాలిక శిక్షణ అవస

టిబెట్ సమస్యపై భారత ప్రభుత్వ విధానానికి కాంగ్రెస్ ఆమోదం

చైనాతో స్నేహం నిలుపుకోవాలని అధిష్ఠాన వర్గం ఆకాంక్ష

న్యూఢిల్లీ, మే 9: టిబెట్టు విషయంలో భారత ప్రభుత్వం విధానాన్ని ఆమోదిస్తూ, కాంగ్రెస్ కార్యవర్గం నేడు ఒక తీర్మానం చేసింది. అన్ని దేశాలతోను సహవాసంతో వుండటం, ఇతర దేశాల వ్యవహారాలలో జోక్యం చేసుకోకుండా వుండటం ఈ విధానంయొక్క లక్ష్యంగా ఈ తీర్మానం విశదీకరించింది.

"భారతదేశం, చైనాదేశాం మధ్య సన్నిహిత సంబంధాలు వుండాలనే మేము వాంఛిస్తున్నాము ఈ స్నేహాన్ని బలపరచాలను నిల్పుకోవాలని మేము గాఢంగా ఆశిస్తున్నాము త్వరలోనే టిబెట్టులో శాంతియుతమైన పరిస్థితి ఏర్పడగలదని గూడా భావిస్తున్నాము" అని పేరు ఈ తీర్మానంలో తమ వైఖరిని మరింత స్పష్టంగా పేర్కొన్నారు

ఈ తీర్మానంలో ఇంకా ఈలా వుంది. టిబెట్టులో ఈమధ్య జరిగిన సంఘటనలు భారతీయులలో బహు సంఖ్యాకులలో సానుభూతిని రేకెత్తించాయి. ఆందోళనను గూడా కల్గించాయి. టిబెట్టు, భారతదేశాల మధ్యనున్న సంబంధాలవల్ల, టిబెట్టులో భారతీయులు పవిత్రంగా ఎంచుకునే పుణ్యక్షేత్రాలు చాలా వున్నందువల్ల, ఇది ఇట్లాజరగడం సహజం. టిబెట్టులో ప్రజలకు కష్టంకలిగే ఏపని జరిగినా, అక్కడి భారతదేశంలో చాలా మంది కష్టపడతారు. దుఃఖిస్తారు.

"ఈ సందర్భంలో భారతదేశం అనుసరిస్తున్న విధానాన్ని ఈ కార్యవర్గం సంపూర్ణంగా బలపరుస్తున్నది. ఈ విధానాన్ని ప్రధానమంత్రి పార్లమెంటులో వివరించి వున్నారు. భారతదేశంలో దలైలామాకు ఆశ్రయం ఇవ్వడము, టిబెట్టునుంచి వస్తున్న కొందరికులకు ఆశ్రయం ఇవ్వడము గూడా, ఈ కార్యవర్గం మనస్సుకు వచ్చాయి. దలైలామా అంటే ఈ దేశంలో మహా గౌరవంవుంది. వీరికి, టిబెట్టునుంచి వస్తున్న వారికి ఆశ్రయం ఇవ్వడం జీవకారుణ్య ధర్మానుసారంగాను, అంతర్జాతీయ ధర్మానుసారంగాను, ఎంతో తగివుంది.

"భారతదేశం అన్ని దేశాలతోను సహవాసం నెరపాలనే విధానాన్ని, సైనిక కూటాలలో చేరకుండా విడిగా వుండాలనే విధానాన్ని, ఇతర దేశాల ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం పెట్టుకోరాదనే విధానాన్ని పెట్టుకుంది. ఇంగులో ఇన దేశాల వ్యవహారాలలో జోక్యం పెట్టుకోరాదనేది పంచశీలలో ఒక శీలం అంగువల్ల చైనాతో సహవాసంకోసం, మంచి సంబంధాలకోసం ఈ కార్యవర్గంకూడా తహ లాడుతోంది. టిబెట్టులో పరిస్థితులు త్వరలో శాంతించగలవని గూడా ఆశిస్తున్నది."

చైనాగురించి దుడుకుగా మాట్లాడటం తగదు

పార్లమెంటు కాంగ్రెస్ సభ్యులకు నెహ్రూ సలహా

న్యూఢిల్లీ, మే 9: టిబెట్టు వ్యవహారాన్ని గురించి కాంగ్రెస్ వారులు పార్లమెంటులో మాట్లాడడం తగదని, ఆ విషయాలను గురించి మాట్లాడేప్పుడు ఎంతో సంయమనంతో వ్యవహరించాలని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ పార్లమెంటు సమావేశం సుగిసి ఇళ్లకు బయల్దేరుతున్న కాంగ్రెస్ సభ్యులకు సలహా చెప్పినట్లు తెలుస్తున్నది.

నేడు పార్లమెంటులో టిబెట్టును గూర్చి జరిగినచర్చలో కొంతమంది సభ్యులు మాట్లాడినపద్ధతిని శ్రీ నెహ్రూ ఈ సందర్భంలో విమర్శించినట్లు గూడా తెలుస్తున్నది. "ఈరకం సభ్యులను కాంగ్రెస్ వారులు అనుసరించకూడదు. మాట్లాడేప్పుడు చాలా జాగ్రత్తగా వుండాలి. రేపు కలకత్తాలో టిబెట్టుపై గోష్ఠిని జరిపించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. అప్పుడు ఎట్లా మాట్లాడతారోనని నాకు భయంగావుంది" అని ప్రధాన మంత్రి అన్నారుట.

టిబెట్టు సమస్య చాలా జటిలమైనదని, ఈ విషయంలో భారతప్రభుత్వం అనుసరిస్తున్న విధానం ప్రపంచ మన్నలను అందుకో గల్గడం తనకు ముదావహంగా వున్నదని శ్రీ నెహ్రూ ఈ సందర్భంలో చెప్పినట్లు తెలుస్తోంది.

మతకలహాలు

దేశంలోని సమస్యలను గూర్చి మాట్లాడుతూ శ్రీ నెహ్రూ బీహార్, మధ్య ప్రదేశ్, ఉత్తర ప్రదేశ్‌లలో మతకలహాలను గురించి, నాగపూరీ తీర్మానాలనుగురించి, రేపు మొదలు కానున్న అఖిలభారత కాంగ్రెస్ సంఘం సమావేశాలను గురించి మాట్లాడారు. బీహార్ మొదలైన రాష్ట్రాలలో జరిగిన అల్లర్లు తనకు మహా ఖేదాన్ని కల్గించాయని చెప్పారు. ఆధారం అంటూ లేని వదంతులను పట్టుకొని ఈ అల్లర్లు మొదలైనాయని, దీనిని బట్టి దేశం ఎంతో బలంగా వుండాలని తాము అనుకుంటున్నామో అంతబలంగా లేదని తేలుతోందని, ఇకముందు ఇటువంటి అల్లర్లుజరగవని తాము భావిస్తున్నామని చెప్పారు. "ప్రజలలో విద్యాగంధం అధికమైతేతప్ప, నిరాధారమైన వదంతులను పట్టుకొని, ప్రజలు ఆందోళన చెందడము, అల్లర్లకు దిగడము ఆగదు." అన్నారు.

నాగపూర్ తీర్మానాల అమలుపై సలహాలు

అఖిలభారత కాంగ్రెస్ సంఘం సమావేశాన్ని గూర్చి మాట్లాడుతూ, ఇంగులో పెద్దతీర్మానాలేమీ చర్చకు రావని, అయితే నాగపూర్ తీర్మానాలను గురించి, భూమిసంస్కరణలను గురించిమాత్రం చర్చజరగవచ్చునని శ్రీ నెహ్రూ తెలియజేశారు ఈ తీర్మానాలు అమలు జరగడానికి అయిన మార్గాలను గురించి ఆలోచించడానికి కొన్ని ఉపసంఘాలు ఏర్పడగలవని సూచించారు. "ఇప్పుడు మనం తలపెట్టినపని ఒక పెద్దనదిని దాటడంవంటిది. దీన్ని దాటామా సరే సరి; లేదా మునిగిపోతాము. నడిసముద్రంలో వుండటం మాత్రం అసాధ్యం." అన్నారు.

కాంగ్రెస్ తాలూకు ప్రణాళికా సంఘం ఈ అన్ని సమస్యలను గురించి చర్చలు జరగడానికి ఊటీలో ఒకగోష్ఠిని ఏర్పాటు చేస్తున్నదని, తాను అందులో పాల్గొంటానని గూడా శ్రీ నెహ్రూ ఈ సందర్భంలో తెలియజేశారు.

దేశం సహకార సేద్యం మార్గాన్ని ఆమోదించిందని, ఇప్పుడు దానికి సంబంధించిన సాంకేతిక వ్యవహారాలను గూర్చిమాత్రమే చర్చజరగవలసివున్నదని ఆయన అన్నారు. ఇందులో ముఖ్యమైన విషయం ఈ పనిలో కొందరికి శిక్షణ ఇప్పించడానికి సంబంధించిన కార్యంగా ఆయన పేర్కొన్నారు.

భూమి సంస్కరణలయొక్క, సహకార సేద్యంయొక్క అంతిమలక్ష్యం ఒక్కటే. అది పంటలుబాగా పండేట్లు చెయ్యడం. ఇప్పుడు మీరు మీమీనియోజక వర్గాలకు పోతున్నారుగనుక యీ అన్ని విషయాలను ప్రజలకు నచ్చచెప్పాలి" అని శ్రీ నెహ్రూ సలహా ఇచ్చారు. రైతుల కష్టసుఖాలనుగూర్చి బాగా విచారించాలని కోరారు.

తల్లి బిడ్డ విషాద మరణం

హైదరాబాదు, మే 8: మహబూబ్ నగరంలో గత సోమవారం విద్యుత్ ఆఘాతంవల్ల 20 ఏళ్ళ తల్లి, 8 నెలల బిడ్డ మరణించినట్లు ఇక్కడికి వార్త చేరింది.

పిల్లవళ్ళి విరిగపడివున్న విద్యుత్ తీగెను పట్టుకొని స్పృహతప్పి పడిపోయినట్లు, బిడ్డను సంరక్షించుకోబోయి తల్లి కూడా విద్యుత్ ఆఘాతంవల్ల స్పృహ తప్పిపోయినట్లు తెలుస్తోంది ఇద్దరిని ఆస్పత్రికి చేర్చారుగాని అక్కడ చనిపోయారు.

అసిస్టెంటు సెషన్సు జడ్జీల నియామకాలు

హైదరాబాదు, మే 9: ఈ క్రింది వారిని వారి పేరుకు ఎదురుగా ఉదహరించిన సెషన్సు డివిజనులలో అసిస్టెంటు సెషన్సు జడ్జీలుగా నియమించారు.

శ్రీ యస్. వెంకటేశ్వరరావు (కృష్ణా), శ్రీ యం. బి. శాస్త్రి (కడప) శ్రీ బి. నారాయణస్వామిరావు (నెల్లూరు) శ్రీ కె. వెంకటరంగయ్య, (గుంటూరు) శ్రీ కె. వి. పాల్ (నెల్లూరు) శ్రీ మహమ్మద్ కమాలుద్దీన్ (ఖమ్మం) శ్రీ ఎ. బసిగీ ఖాన్ (అదిలాబాదు) శ్రీ మహమ్మద్ హుస్సేన్ సిద్దికీ (మెదక్) శ్రీ యం. సత్యనారాయణ (అదిలాబాదు) శ్రీ గుండేరావు హార్వాల్కర్ (కరీంనగరం).

శ్రీ కె. కృష్ణస్వామి అయ్యంగారి ను నెల్లూరు జిల్లాలో స్పెషల్ క్యాటగిరీ మాజిస్ట్రేటుగా నియమించారు.

కడెం రిజర్వాయర్

(1 వ పేజీ తరువాయి)

సిద్దాలగండివద్ద ఆయకట్టు స్థిరీకరణ విషయమై సమాలోచనలు చేశారు. ప్రాజెక్టుక్రింద వున్న నాలుగు వందల యకరాలు పల్లపు యాయకట్టుగా స్థిరీకరణ చేసే విషయమై చర్చించారు.

రంగారెడ్డికి కంఠం రైతుల విజ్ఞప్తి

వ్యవసాయశాఖ అవకతవకలుగూర్చి కర్నూలుజిల్లా, కంఠం తాలూకాకు చెందిన 31 మంది ఆయకట్టుదారులు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బిజ్జి తిలరంగారెడ్డికి లిఖితరూపంగా బకవిన్నపం చేసుకున్నారు.

వ్యవసాయశాఖవారు నాసిరకం విత్తనాలు సరఫరా చేశారనీ అంగువలన పండలేదని రైతులు యీ విజ్ఞప్తిలో తెలియచేశారు. వ్యవసాయ ఖర్చులకింద యకరానికి రు 200 లు వ్యవసాయ ఉద్యోగుల నడత ఫలితంగా వృథాఅయిపోయిందనీ వంద యకరాలలో పైరు పాడైపోయిందని తెలియజేశారు.

సహకార సేద్యం: కాంగ్రెస్ పథకం

(1 వ పేజీ తరువాయి)

కూడా జరుగుతుంది. అందుచేత పారంభంలో కొన్ని నర్గీత ప్రాంతాలలో సేవాసహకార సంఘాలను ఏర్పాటు చేయడంతోపాటు ఉమ్మడి సహకార సేవ్యం పద్ధతిని అమలులోకి తెచ్చే కార్యక్రమం మనకు అవసరం."

ఒక్కొక్క అభివృద్ధి కేంద్రంలో ఒక్కొక్కటిగా ప్రయోగంగా సమగ్రమైన భూమి సంస్కరణల కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వాలన్నీ అమలు జరపడానికి యత్నిస్తే ఉమ్మడి సహకార వ్యవసాయ క్షేత్రాలను ఏర్పాటు చేయడం సులభం అవుతుంది.

గ్రామీణ సహకార సంఘాల పని

గ్రామీణ సహకారసంఘాలు చేయవలసిన పనులు:—స్వల్ప కాలిక, మధ్యరకం పరపతి సౌకర్యాలు యేర్పాటు చెయడం; వ్యవసాయోత్పత్తులు, తదితర ఉత్పత్తుల తయారీకి అవసరమయ్యే వాటిని సప్లయి చేయడం; వ్యవసాయోత్పత్తుల విక్రయానికి తగు సౌకర్యాలు ఏర్పాటు చేయడం; గ్రామం అందరికీ కలిపి వ్యవసాయోత్పత్తుల పథకాన్ని రూపొందించి అమలు జరపడం. కొన్ని ప్రత్యేక పనులు జరిపించడానికి కొన్ని గ్రామాలకు కలిపి ప్రత్యేక సహకార సంఘాలను ఏర్పాటు చేయవచ్చు. ఉదాహరణకు—పారిశ్రామిక కార్మిక సహకార సంఘాలు అవసరాన్ని బట్టి ఒకే ఒక గ్రామంలోకూడా ఇటువంటి సహకార సంఘాలను ఏర్పాటు చేయవచ్చు."

"గ్రామాలలోని పంచాయతీలూ, సహకార సంఘాలూ తమతమ ప్రత్యేక విధులను నిర్వర్తించుతవి. అయితే అటు పంచాయతీలుగానీ, ఇటు సహకార సంఘాలుగానీ చేయడానికి వీలయ్యే పనులు కొన్ని ఉండవచ్చు. ఈ రెండింటిమధ్యా పూర్తి సహకారం సమన్వయ కృషి ఉండాలి."

"సమాజాభివృద్ధి కార్యక్రమానికి పంటలు ఎక్కువగా పండించడం పునాది. సమాజాభివృద్ధి కార్యక్రమం ముఖ్యంగా గ్రామ పంచాయతీలు, గ్రామీణ సహకార సంఘాల అధ్వర్యాన జరగాలి. సహకారోద్యమం కార్యక్రమాన్ని అమలు జరిపే సందర్భంలో సమాజాభివృద్ధి కార్యక్రమాన్ని అమలు జరిపే వ్యవస్థ ప్రాముఖ్యాన్ని గమనించాలి."

"గ్రామీణ సహకార సంఘాలకు ప్రభుత్వం సాధ్యమైన సహాయం చేస్తుంది. అయితే స్థానిక ప్రజలలో సహకార భావం పెంపొందించడానికి వీలుగా వీలైనంతవరకూ స్థానికంగా ఆదాయాన్ని సహకార సంఘాలు ఎక్కువ చేసుకోవాలి."

పంచశీలకు భంగంకల్గింది

చైనా వైఖరిపై బర్మా మాజీ ఉప ప్రధాని విమర్శ

రంగూన్, మే 9: టిబెట్ పట్ల చైనా అనుసరిస్తున్న వైఖరి మూలంగా పంచశీల సూత్రాలకు భంగం వాటిల్లిందని బర్మా కార్మిక కాంగ్రెసు తృతీయ సమావేశంలో మాట్లాడుతూ మాజీ ఉప ప్రధాని ఊబాన్వీ చెప్పారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తత, బెర్లిన్ సమస్య మూలంగా ప్రపంచ శాంతికి ప్రమాదం కలుగుతోందన్నారు.

రాష్ట్రాల్లో అభివృద్ధిపనులకు కొత్తరకం పరపతి పద్ధతి

కేంద్రానికి అకౌంట్స్ సంఘం సూచన

న్యూఢిల్లీ, మే 9: రాష్ట్రాలలో వివిధ కార్యక్రమాలు సమర్థంగా కొనసాగేందుకుగాను కేంద్ర ప్రభుత్వం చక్ర పరపతి పద్ధతిని ఏర్పాటు చేయాలని పార్లమెంటు తాలూకు పబ్లిక్ అకౌంట్సు సంఘంవారు తమ నివేదికలో సూచించారు. ఈ నివేదికను ఈ సంఘం అధ్యక్షుడు డా॥ సుబ్బరాయన్ నేడు లోక్‌సభముందు వుంచారు.

ఈ నివేదికలో 1955-56 సంవత్సరం లెఖ్ఖల తాలూకుది. ఇందులో 1957 ఆడిట్ రిపోర్టు గూడా వుంది. ఈ రిపోర్టులో వీరు హిందూస్తాన్ షిప్ యార్డుకు (విశాఖపట్టణం నాకాశ్రయానికి) ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీలపట్లగూడా ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ నివేదికలో వీరు చేసిన చక్ర పరపతి పద్ధతిని గురించిన సూచనలు ఇల్లా వున్నాయి: ఆయా కార్యక్రమాలను నిర్వహించడానికి రాష్ట్రాలకు కావలసిన నిధులలో 15 మొదలు 25 శాతందాకా కేంద్రం ప్రభుత్వం సమకూర్చవచ్చు. ఇది చక్ర పద్ధతిలో జరగాలి. అంటే కేంద్ర దగ్గరనుంచి తీసుకున్న డబ్బును తాము ఎట్లా ఖర్చు పెట్టింది రాష్ట్రాలకు, కేంద్రానికి తెలియజేయాలి. పని ఎంత జరిగిందో, ఎట్లా జరిగిందో గూడా తెలియజేస్తూ నివేదికలు సమర్పించాలి. అప్పుడు ఆ ఖర్చయిన అంత డబ్బును తిరిగి ఇమ్మని అడగాలి. అప్పుడు కేంద్రం తాను ఇచ్చిన మొత్తంలో ఖర్చుపడిన మొత్తాన్ని భర్తీ చేస్తుంది.

ఇట్లాచేస్తే పనిబాగా జరగడమేగాక, సర్వకార్యక్రమాలు సుష్ఠుగా అమలు జరగగలవని గూడా యీ సంఘంవారు భావిస్తున్నారు

విశ్వవిద్యాలయాల ఖాతాలు

కేంద్ర విశ్వవిద్యాలయాల ఖాతాలను గురించిన ఆడిట్ నివేదికలను పార్లమెంటు ముందు వుంచేందుకు వీలుగా ఒక శాసనాన్ని చెయ్యాలనికూడా వీరు సూచించారు.

తాతా కంపెనీకి, ఇండియన్ ఐరన్ అండ్ స్టీల్ కంపెనీకి వడ్డీలేకుండా ఋణాలు ఇచ్చి, హిందూస్తాన్ స్టీల్ లిమిటెడ్ వారికి 4½% వడ్డీతో అప్పులు ఇస్తూవుండటాన్ని వీరు తమ ఈ నివేదికలో విమర్శించారు. ఇటువంటి భేదబుద్ధి ప్రభుత్వానికి తగదని, ఇట్లా చేస్తే మార్కెట్‌లో హిందూస్తాన్ స్టీల్ కంపెనీ అవతలి కంపెనీలతో సరిగ్గా పోటీచేయలేక పోతుందని, కాబట్టి ఇకముందు యీ అప్పులు ఇవ్వడంలో పక్షపాతాలను వదిలిపెట్టాలని వీరు సూచించారు.

అశోక్ హోటల్స్ లిమిటెడ్‌ను నడుపుతున్న పద్ధతి ఘోరంగా ఉన్నదన్నారు.

వాషింగ్టన్‌లో ఇండియా సప్లయ్ మిషన్ కార్యకలాపాన్ని గూడా వీరు తీవ్రంగా విమర్శించారు.

లోక్‌సభ బడ్జెట్ సమావేశం సమాప్తి

న్యూఢిల్లీ, మే 9: పదమూడు వారాల పాటు సాగిన లోక్‌సభ బడ్జెట్ సమావేశం నేటితో ముగిసింది. వర్షాకాలపు సమావేశం ఆగస్టు మొదటి వారంలో ప్రారంభి మవుతుంది. అప్పుడు శాసన సంబంధ వ్యవహారాలే ఎక్కువగా చూస్తారు.

మత్తాయ్ వ్యవహారంతో ఈ సమావేశం ప్రారంభమై ఎంతో ఆసక్తిని కలిగించింది. ఆహార ధాన్యాలలో ప్రభుత్వ వ్యాపారం, అధికార భాషా సంఘ నివేదిక, పాకిస్తాన్‌చే మన కాన్‌బెరా విమానం కూల్చివేత, ఇంగ్లీషును రాజ్యాంగం 8-వ షెడ్యూలులో చేర్చాలని ఫ్రాంక్ ఆంథొని తీర్మానం ప్రతిపాదించడం మొదలైనవన్నీ సభ్యులలో ఉత్సాహాన్ని కలిగించి, ఉద్రేకాన్ని కూడా రెచ్చగొట్టినవి. ముంద్రా వ్యవహారం గురించి వివియర్ బోస్ నివేదిక, యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నివేదిక, అధికార భాషా సంఘ నివేదిక వర్షఋతు సమావేశంలో చర్చిస్తారు.

మాజీనేరస్థ జాతి వారిపై దౌర్జన్యం

గుడిసెలు తగులబెట్టగా అయిదుగురి మృతి

భోపాల్, మే 8: భోపాల్ కు దాదాపు 30 మైళ్ళదూరంలో రాంపురం గ్రామంవద్ద మాజీనేరస్థ జాతివారి స్థావరంమీద సుమారు 250 మంది గ్రామీణుల గుంపుదాడి జరిపి 40 గుడిసెలు తగులబెట్టారని, మంటలలోపడి అయిదుగురు మృతిచెందారని ఇక్కడికి చేరినవార్తలలో ఉన్నది.

రాంపురాగ్రామంలో ఇటీవల బందిపోటు జరిగినది. బందిపోటు దొంగలు ముగ్గురిని చంపారు. ఈ సంఘటనతో మాజీనేరస్థ జాతివారికి సంబంధం ఉన్నదనే అనుమానం కొలది గ్రామీణులు కోపంతో వారి స్థావరంమీద దాడి జరిపారు.

ఈ సందర్భంలో ఇంతవరకు 11 మందిని అరెస్టుచేశారు. పోలీసులు దర్యాప్తుచేస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు పార్టీ కార్యవర్గం

హైదరాబాదు, మే 10: ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు కమిటీ కార్యవర్గం మే 12 వ తేదీనుండి 16 వరకు హైదరాబాదులో సమావేశ మౌతుంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ

అటవీశాఖ అప్పర్ గోదావరి డివిజను

కలప వేలం నోటీసు

రాజమహేంద్రవరము గవర్నమెంటు కలప డిపోలో, సుమారు 25,000 ఘన అడుగుల కేకు, నుద్ద వగైరా కలప లాటులవారిగా 18-5-59 తేదీ ఉదయం 8 గంటలకు, అప్పర్ గోదావరిజిల్లా ఫారెస్టు ఆఫీసువారిచే బహిరంగముగా వేలము వేయబడును.

పాడదలచినవారు పాటపూర్వమే, ప్రతిలాటుకు రు 500-0-0 లు చొప్పున ధరావత్తు చెల్లించవలెను. ఇతర వివరములకు జిల్లా ఫారెస్టు ఆఫీసులోగాని, సర్కార్లు డిపో రేంజి ఆఫీసులోగాని తెలిసికొనవచ్చును.

(సం) ఇ. చిన్నస్వామి,
జిల్లాఫారెస్టు ఆఫీసరు.





టెండరు నోటీసు

కారంచేడు పంచాయతీ (బాపట్లతాలూకా)

బాపట్లతాలూకా కారంచేడు పంచాయతీకి యీ దిగువ కనుపరచిన సామానులు సప్లయి చేయుటకుగాను సదరు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచే ది 18-5-59 న సాయంత్రం 4 గంటల వరకు సీలు వేయబడిన టెండర్లు స్వీకరింపబడును. దాఖలుచేయబడిన టెండర్లు అదేరోజున సాయంత్రం 4-30 గంటలకు టెండర్లుదార్లగాని, లేక వారి ఏజెంట్ల సమక్షములోగాని తెరవబడును. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును. టెండరు మరతులు వగైరాలు ఫారము ఒక్కొక్క అయిటమునకు రు. 1/- చెల్లించి పొందవచ్చును.

నెం.	వస్తువు పేరు.	చెల్లించవలసిన డిపాజిట్
1.	1959-60 సంవత్సరమునకు కావలసిన స్టేషనరీ సామానులు సప్లయిచేయుట.	రు. 25/-
2.	ఎలక్ట్రిక్ టేబిల్ ఫాను మరియు హీటరు	రు. 10/-
3.	పంచాయతీ పార్కుకు కావలసిన సిమెంటు స్థంభములు (గవర్నమెంటువారిచే అప్రూ కాబడినవారివద్దనుండి మాత్రమే)	రు. 25/-
4.	(a) తెల్లకిర్సనాయలు (కొలేమను మాత్రం)	
	(b) పెట్రోమాక్సు లైట్ స్పేరు పార్టులు (డిటో)	
5.	యీ దిగువ వేలములు అదేరోజు ఉదయం 8 గంటలకు జరుపబడును.	డిపాజిట్
	(a) గ్రామచెరువుల రెంటిలోను చేపలు పట్టుకొనే హక్కు వేలం 1959-60	రు. 25/-
	(b) పంచాయతీ తాలూకు చెరువు మాన్యం యం 32 శెం 57 లు 8 విభాగములుగా 1959-60 నుండి మూడు సంవత్సరములకు వేలం కవులు హక్కు (మెట్ట భూమి)	8 అయిటములు ఒక్కొక్క అయిటమునకు రు. 20/-

కారంచేడు,
ది. 5-5-59.

(సం) వి పున్నయ్య.
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

పంచదార ధరలు

—నోటీసు—

దక్షిణ ఇండియాలో గత రెండు మాసాలుగా పంచదార చిల్లర ధరలు పెరిగిపోవడం దక్షిణ ఇండియా పంచదార మిల్లుల సంఘంవారు, చాలా ఆదుర్దాతో గమనించుచున్నారు.

మద్రాసు, ఆంధ్ర, కేరళ, మైసూరురాష్ట్రాలు కలిగిన దక్షిణ ఇండియాలో పంచదార ఉత్పత్తి గత సాలుకంటే అధికంగానే వుంటూన్నది.

అందుచేత చిల్లర, టోకు వర్తకులు తగిన లాభం పొందుటకు తగిన అవకాశమిస్తూ, పై సంఘంవారు పంచదారను ధారాళముగా ఫ్యాక్టరీవద్ద లభించే ధరలకే విక్రయింప యేర్పాటుచేయుచున్నారు. కావున ఇది మొదలు పంచదార వాడకందార్లకు 1 పౌను పంచదార 52 నయాపైసలకు మించకుండను, లేక 3-1/8 పౌనులు గల వీసె పంచదార రు. 1-63 నయాపైసలకు లభించగలదు.

దొంగను పట్టుకోటంలో 'రాజా' ఫత్తేదారు

హైదరాబాదులో పోలీసు అధికారి కుక్క చాకచక్యం

హైదరాబాదు, మే 10: హైదరాబాదులో అఫిఫ్‌నగర్ లో జరిగిన దొంగతనంలో పాల్గొన్న దొంగలను పట్టివ్వటంలో ఆంధ్రా పోలీసు ఇన్‌స్పెక్టరు జనరలు శ్రీ ఎ. కె. కె. నంబియార్ పెంచుతున్న 'రాజా' అనే ఆల్సేషియన్ కుక్క ఎంతో సహాయపడింది.

హైదరాబాదులో దొంగతనం జరగ్గా కుక్కను ఉపయోగించి దొంగనుపట్టుకోవటం ఇదే ప్రథమం.

మే 8 వ తారీఖున అఫిఫ్‌నగరంలో మహబూబ్ అలీ అనే ఆయన ఇంట్లో దొంగతనం జరిగింది. ఆ ఇంటికి కన్నం వేసి దొంగలు ఒక ట్రంకుపెట్టె ఎత్తుకొనిపోయారు. ఇందులో రెండువేల రూపాయల విలువగల నగలు అవి వున్నాయి. దొంగలు ఆ పెట్టెను ఆ ఇంటికి ఫర్లాంగు దూరందాకా మోసుకొనిపోయి చెలలోపలుగొట్టి అందులోని సామానులనుఎత్తుకొనిపోయారు.

శ్రీ మహబూబ్ అలీ ఈ దొంగతనం గూర్చి పోలీసులకు ఫిర్యాదుచేశారు. అసిస్టెంటు పోలీసు కమిషనర్ శ్రీ హనుమంతి నాయుడు పెంట్రల్ క్రైమ్ సెషన్ సిబ్బందిని వెంటపెట్టుకొనిపోయి దొంగతనం జరిగిన చోటును పరిశీలించారు. ఆ ఖాళీ పెట్టెను, అందులోవున్న సుడ్డలను చూశారు. అప్పుడు వారికి పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ వారి కుక్క సంగతి జ్ఞాపకం వచ్చింది. ఈకుక్కకు పసిబట్టి మనుష్యులను పట్టియిచ్చే తిరిఫీదుకూడా వుంది. వెంటనే ఆ కుక్కను తెప్పించారు.

కుక్క, కుక్కకు శిక్షణయిస్తున్న అతను రాగానే ఆ పెట్టెను, సుడ్డలను కుక్కముందు పెట్టారు. అది వానిని కొంతసేపు వాసనచూసింది. ఆతర్వాత వేట ప్రారంభ మైంది.

ఈ కుక్క అక్కడినుంచి బయలుదేరి అక్కడికి రెండు ఫర్లాంగుల దూరములో వున్న ఒకయింటికి తీసుకొనిపోయి ఆ ఇంట్లోవున్న శంకర్ అనే వాడిమీద పడింది. వాడు పరిస్థితంతా ఇట్లా తారుమారైపోవటం చూచి భయపడి జరిగిన సంగతి అంతా చెప్పివేశాడు. తాను అసలు దొంగనుకానని తోడుదొంగను మాత్రమేననీ పోలీసులకు చెపుకొన్నాడు.

అతని ఇంట్లో పోలీసులకు ఈ దొంగతనంలో పోయిన కొన్ని సామానులు దొరికాయి.

పారిపోయిన దొంగకోసం గాలిస్తున్నారు.

మూడో ప్రణాళికలో ప్రభుత్వ ఉక్కుమిల్లుల ఉత్పత్తి రెట్టింపుచేసే సంకల్పం

(ఆంధ్రపత్రిక విలేఖరి)

న్యూఢిల్లీ, మే 9: దుర్గాపూర్, రూర్కెలా, భిలాయ్ ఉక్కు ఉత్పత్తి కర్మాగారాలలో, ఉత్పత్తిశక్తిని రెట్టింపు చేయటానికి ఏమేమి చేయాలో సూచించవలసిందిగా ప్రభుత్వం, ఆ కర్మాగారాల నిర్మాణానికి తోడ్పడుతున్న విదేశీయులను కోరింది.

ఈ కర్మాగారాల నిర్మాణానికి వరుసగా బ్రిటన్, పశ్చిమ జర్మనీ, రష్యాలు తోడ్పడుతున్న సంగతి తెలిసిందే.

వీరు చేసే సూచనలను ప్రభుత్వం తన ఇష్టం వచ్చిన వారిచేత పరిశీలింపచేస్తుంది.

ఉత్పత్తి శక్తిని రెట్టింపు చేసే కార్యక్రమం మూడవ ప్రణాళిక కాలంలో కొనసాగుతుంది.

రూర్కెలాలో గొట్టాల తయారీ కర్మాగారం

రూర్కెలాలో సెలకొల్ప దలిచిన చమురు సరఫరా గొట్టాల తయారీ కర్మాగారాన్ని కట్టే పనిని ప్రభుత్వం పశ్చిమ జర్మనీకి చెందిన ఒక కంపెనీకి అప్పగించింది.

అస్సాం బీహారులలోని గనులనుంచి చమురును సరిగ్గా కర్మాగారాలకు పంపటానికి ప్రారంభంలో 700 మైళ్ళ దూరం గొట్టపు మార్గం వేయవలసింది వుంది.

ఈ కర్మాగార నిర్మాణానికి కావలసిన డబ్బు భారత ప్రభుత్వానికి పశ్చిమ జర్మనీ ఇచ్చిన ఋణంనుంచి లభిస్తుంది.

ఉక్కు పరిశ్రమ విస్తరణ కృషి: లోక్‌సభలో వివరణ

ఇకముందు వీలైనంతవరకు ఉక్కు యంత్రాగారాలకు దేశంలో లభ్యమయే అనుభవశాలురు ప్రజ్ఞాశాలుర సహాయంతోనే నమూనాలు తయారు చేయించి వాటిని నిర్మించాలని భారత ప్రభుత్వం ఉద్దేశిస్తున్నట్లు ఉక్కు, గనులు, ఇంధనాల శాఖమంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ లోక్‌సభలో నిన్న శ్రీ డి. సి. శర్మ ప్రశ్నకు లిఖితపూర్వకంగా జవాబిస్తూ చెప్పారు.

మంత్రి యింకా ఇలా తెలియచేశారు:-ఇనుము ఉక్కు మరికొన్ని యితర పరిశ్రమలకు యంత్రాలను సామగ్రిని తయారుచేయడంలో స్వయంపోషకం కావలంగులకై రాంచీలో ఒక ఫోర్జ్ ఫౌండ్రీని ఒక భారీయంత్రాగారాన్నీ నెలకొల్పాలని సంకల్పించాము. ఈ కర్మాగారాలను నెలకొల్పడం వల్లను భోపాలులోని భారీ విద్యుదంత్రాగారం, దేశంలో ఉక్కు సామగ్రిని తయారుచేసే యింకా యితర యంత్రాగారాల సహాయంతోను. ఇనుము ఉక్కు కార్ఖానాలకు అవసరమైన యంత్రాలను సామగ్రినీ దేశంలోనే చాలవరకు ఉత్పత్తి చేయడానికి సాధ్యం అవుతుంది.

దీనికితోడు హిందూస్తాన్ ఉక్కు సంస్థలోని కేంద్ర సమాచార వ్యవస్థను గూడా అభివృద్ధి పరచడం జరుగుతున్నది. ముప్పుగంటు నెలకొల్పబోయే ఉక్కు కార్ఖానాల నమూనాలను వీలైనంతవరకు దేశంలోనే రూపొందించడానికి దీనివల్ల వీలుఅవ

విశాఖపట్టణం, కాకినాడ, రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, గుంటూరు, నెల్లూరు, మద్రాసు, కడప, చిత్తూరు, బెంగుళూరు, హైదరాబాదు పేలుపు వనుసరించి రాక!

మీ జబ్బులకు పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతితో సంప్రదించండి

1. విశాఖపట్టణం ప్రతినెల 11 (మ॥ 12 నుండి సా॥ 7-30 వరకు) రత్నవిహార్ రైల్వేస్టేషన్‌వద్ద.
2. కాకినాడ. ప్రతినెల 12 వ తేది (ఉ॥ 7 నుండి 11 వరకు) రామ్ ఎం. ఎల్. కోలోనియల్ మెయిన్‌రోడ్ ఫోన్: 88
3. రాజమండ్రి ప్రతినెల 12 (మ॥ నుండి సా॥ 6 వరకు) కాంతివిలాస్ ఫోన్: 22 A
4. ఏలూరు. ప్రతినెల 18 వ తేదీ (ఉ॥ 7 నుండి 11 వరకు) పవన్ మహాలీ లాడ్జి. ఫోన్: 90-A.
5. విజయవాడ; ప్రతినెల 13 వ తేదీ (మ॥ 12-30 సా॥ 4-0 వరకు) వెలిశెట్ హోటల్, మమత బిల్డింగ్స్, గాంధీనగర్ ఫోన్ 286.
6. గుంటూరు ప్రతినెల 13 (సా॥ 5. నుండి 7-30) వరకు ఉదిక్ శ్రీ కృష్ణదేవస్ ప్లేసర్ రోడు. ఫోన్ 181.
7. నెల్లూరు: ప్రతినెల 14 వ తేది (ఉ॥ 7 30—మ॥ 11-30) హోటల్ అజంతా-ట్రంక్ రోడ్ ఫోన్ 100
8 మదరాసు: ప్రతినెల 14వ తేది (సా॥ 6 నుండి 7-30) 28వ తేదీ (సా॥ 4—7-30) 29 వ తేదీ (ఉ॥ 7 30 నుండి 11-00 వరకు) ఉదిలాండ్ హోటల్, ఎడ్వర్డ్ ఎలియట్ రోడ్, మైలాపూర్, ఫోన్ 86461.
9 కడప, ప్రతినెల 15 తేదీ ఉ॥ (7-30 12-30 వరకు) ట్రావెలర్సు బంగాళా, రైల్వే స్టేషన్ రోడ్, ఫోన్: 72.
10 చిత్తూరు ప్రతినెల 15 వ తేదీ (సా॥ 4 నుండి 7-30 వరకు) ఓరియంటల్ లాడ్జి బోర్డింగ్, & లాడ్జింగ్, బస్టాండ్
11. బెంగుళూరు. ప్రతినెల 16 వ తేదీ (ఉ॥ 7-30—12-30; 27 తేదీ (సా॥ 3—7-30) 28వ తేదీ (ఉ॥ 7-30—12-30) మద్రాసుఉదిలాండ్ హోటల్ నెం. 5 సంపంగ్ టాంక్ రోడ్. ఫోన్ 2161
12 హైదరాబాదు: ప్రతినెల 29 (సా॥ 4-0—7-30) 30వ తేదీ (ఉ॥ 7 30—12 30) తాజ్ మహాలీ హోటల్ కింగ్‌కోఠీ రోడ్, ఫోన్: 5E91.

వేలుతప్పుతుందుటకు వీరు విమానంలో వెళ్లుదురు. క్రింది వ్యాధులకు వీరి ఎదనైన వైద్యసలహాపొందుటకు పై వేళలను గమనింపుడు. మూలశంక గుండెజబ్బు, మతిభ్రమ అజీర్ణవ్యాధులు, శ్వేతకుష్ఠు, వరమాల బలహీనత. బోదకాలు బొడ్డరం. ఉబ్బసం మూర్ఛ, అతిమూత్రం, వాతరోగము. రక్తదోషాలు.

NAVRATNA KALPA PHARMACY
Jullundur City (India)

క్రీడారంగం

8 వికెట్లకు 301 పరుగులతో లీసెస్టర్ మొదటిఇన్నింగ్స్ పూర్తి

భారతజట్టు 1 వికెట్‌కు 12 పరుగులు

లీసెస్టర్, మే 9: లీసెస్టర్‌షైర్, భారతదేశం జట్టుల మధ్య జరిగిన క్రికెట్టుఆటలో లీసెస్టర్ జట్టు నేడు మొదటి ఇన్నింగ్సులో 8 వికెట్లకు 301 పరుగులుచేసి డిక్లేర్ చేశారు. లీసెస్టర్ ఆటగాండ్రలో ఎం. హాల్లం (27) 158 పరుగులు చేశాడు.

లీసెస్టర్ షైర్‌జట్టు డిక్లేర్‌చేసిన తర్వాతి 16 నిమిషాల ఆట జరిగింది. ఈ 16 నిమిషాలలోను భారతజట్టు 12 పరుగులు సాధించింది. ఒక వికెట్టును గూడా కోల్పోయింది.

భారతదేశం జట్టుతరపున పంకజ్ రాయ్, తంహా నేలు బ్యాటింగ్ ప్రారంభించారు. 5 పరుగులుచేసి తంహా పే అవుటయినాడు. రాయ్ 6 పరుగులు చేశాడు. ఒక ఎక్‌స్ట్రా మొత్తం ఇట్లా ఈ 16 నిమిషాలకు 12 పరుగులు వచ్చాయి.

లీసెస్టర్ షైర్ జట్టులో హాల్లం, జె. వాన్ గేలోవన్ ఆట మొదలు పెట్టారు. ఈ ఇద్దరు కలిసి 71 పరుగులు చేసిన తర్వాతి గెలోవన్ అవుటయినాడు. ఆ తర్వాతి రెనిక్ బ్యాట్ పుచ్చుకున్నాడు. ఇతను 51 పరుగులు చేశాడు. ఈ జట్టులో గెలోవన్ 37 పరుగులు, జి. డబ్ల్యు. బర్క్ 28 పరుగులు చేశారు, తక్కినవాళ్ళు 10 లోపు పరుగులతో అవుటయినారు. ఒక్క స్పెన్సర్ మాత్రం 11 పరుగులు చేశారు. హాల్లం చేసిన 158 పరుగులలోను 24 బౌండరీలు (దెబ్బకు 4 పరుగులు చొప్పున వచ్చినవి) వున్నాయి.

భారతదేశం బౌలర్లలో సురేంద్రనాథ్, గుప్తే, బోర్డేలు బాగా ఆడారు. సురేంద్రనాథ్ రెండు వికెట్లు, గుప్తే రెండు వికెట్లు, బోర్డే 3 వికెట్లు పడగొట్టారు. జయసింహ, నద్‌కర్ణి, కృపాల్ సింగ్‌లు గూడా బౌలు చేశారు గాని, వీరిలో ఒక్క నద్‌కర్ణి తప్ప, తక్కినవాళ్లు ఒక్క వికెట్టును గూడా పడగొట్టలేకపోయారు. నద్‌కర్ణి ఒకవికెట్టును సాధించారు. గైక్వాడ్, నద్‌కర్ణి, లోర్డేల ఫీల్డింగ్ ఎంతో బాగుంది. వీరు అప్రమత్తంగా ఫీల్డు చేయలేకపోవట్లయితే, హాల్లం ఇంకా ఎన్నో పరుగులు చేసివుండేవాడు.

ఈ ఆటలో సురేంద్రనాథ్‌కు ముఖం మీద, బోర్డేకు భుజంమీద దెబ్బలు తగిలాయి. బోషియర్ అనే లీసెస్టర్ ఆటగాడుకొట్టినబంతినిపట్టుకొందామని చేసిన ప్రయత్నంలో ఈ ఇద్దరు డీకొట్టుకున్నారు. అప్పుడు ఈ దెబ్బలు తగిలాయి.

టీ వేళకు లీసెస్టర్ షైర్‌జట్టు 4 వికెట్లకు 216 పరుగులు చేశారు. ఇంగులో లంచ్ తర్వాతచేసిన పరుగులు 129 వీటిని 125 నిమిషాలలో వీరు సాధించారు. వీటిల్లో సగంపైగా హాల్లం బ్యాట్‌నుంచి వచ్చాయి. టీ తర్వాతి హాల్లం జి. డబ్ల్యు బర్క్‌లో కలిసి 70 పరుగులు చేశారు. బర్క్ అవుటయిన తర్వాతి ఆటవన్న గిర్లింది. తర్వాతి ఆజ్జే పరుగులు రాలేదు. ఇంతిలో హాల్లం గూడా అవుటయిపోయినాడు, గుప్తే చేలుచేసిన బంతిని అతను కొట్టగా దారిలో దాన్ని రాయ్ పట్టేసుకున్నాడు.

మొత్తం 8 వికెట్లకు 301 పరుగులు సాధించి, లీసెస్టర్ షైర్ వారు ఆటను డిక్లేర్ చేశారు,

స్కోరు:

లీసెస్టర్ షైర్: మొదటి ఇన్నింగ్స్—8 వికెట్లకు 301 పరుగులు:

ఎం. హాల్లం	158
జె. వ్యాగెలోవెన్	37
డబ్ల్యు. వాట్సన్	4
ఏ. సి. డెవిక్	51
ఇ. ఎఫ్. ఫీలిక్స్	1
జి. డబ్లు. బర్క్	2
ఆర్. జూలియన్	8
సి. టి. స్పెన్సర్	11
జె. ఎస్. నేవేజ్	0
(నాటవుట్)	
బి. ఎస్. జోషియర్	6
(నాటవుట్)	
ఎక్‌స్ట్రాలు	2
మొత్తం 8 వికెట్లకు	301

భారతదేశం:

పి. రాయ్	6
(నాటవుట్)	
తంహో నే	5
ఎక్‌స్ట్రా	1
మొత్తం ఒక వికెట్టుకు	12

బ్రెటన్‌కప్పు హాకీలో ఆర్మీజట్టు గెలుపు

కలకత్తా, మే 9: బ్రెటన్ కప్పు హాకీ టూర్నమెంటులో ఆర్మీ జట్టు 1-0 గోలుతో తూర్పు బెంగాల్ క్లబ్బును ఓడించి ఫైనల్సులో ప్రవేశించింది.

అంతికుముందు కష్టమ్సుజట్టు, ఇంజనీర్సు జట్టుకు జరిగిన ఆటలో కష్టమ్సు జట్టు 2 గోలలతో తేడాతో ఓడిపోయింది.

రేపు ఇంజనీర్సు జట్టుకు, ఆర్మీ జట్టుకు ఫైనల్సుఆట నడుస్తుంది. దీన్ని అఖిలభారత ఆకాశవాణివారు ప్రసారం చేస్తారు.

మద్రాసులో ఇంటర్నేషనల్ హాకీ టోర్నమెంటు

మద్రాసు, మే 10: మద్రాసు ఇన్విటేషన్ హాకీ టూర్నమెంటులో మైసూరు జట్టుకు, బోపాల్ బ్లూస్‌కు జరిగినజట్టు, నేవీజట్టుకు, కేంద్ర రైల్వే జట్టుకు జరిగిన ఆట డ్రా అయినాయి.

తణుకులో బాల్ బాడ్మింటన్ పోటీలు

(సంధ్రపత్రిక విలేఖరి)

తణుకు, మే 6: తణుకు స్పోర్ట్సుమన్ సంఘం నిర్వహిస్తున్న అఖిలభారత బాల్‌బాడ్మింటన్ టూర్నమెంట్సుకు క్రిందటి శనివారం ఇక్కడి బహుభార్య సాధక పాఠశాల మైదానంలో శ్రీ వారణాసి విశ్వేశ్వరరావు ప్రారంభోత్సవంజరిపారు. సేల్ బాంకు ఏజెంటు శ్రీ జి. రాజగోపాలరావు జాతీయపతాకం ఎగురవేశారు.

ఈ టూర్నమెంటులో నేటివరకు జరిగిన పోటీల ఫలితాలు ఇలా ఉన్నవి: మే 2 వ తేదీని తణుకు జూనియర్ ఫ్రెండ్స్ 29-15, 29-18 స్కోరుతో తణుకు ఫ్రెండ్స్ యూనియన్‌ను; కొత్తపులపల్లి గుడ్ విల్ జట్టు 29-25, 29-25 స్కోరుతో తణుకు రాజాబ్రదర్స్‌ను; తణుకు ఫ్రెండ్స్ యూనియన్ 'ఎ' జట్టు 29-14, 29-13 స్కోరుతో తణుకు 'సిక్స్' బ్రదర్సును; తాడేపల్లిగూడెం న్యూఫ్రెండ్స్ 29-18, 29-14 స్కోరుతో అత్తిలి నేతాజీజట్టును; పెనుగొండ ఫ్రెండ్స్ యూనియన్ 29-19 29-9 స్కోరుతో కొనూరు అగ్రహారం గణపతి ఫ్రెండ్సును; తణుకు స్పోర్ట్సుమన్ సంఘం 'బి' జట్టు 29-4, 29-8 స్కోరుతో అజ్జరం సీతారామరాజు మెమోరియల్‌ను; పెనుగొండ వెంకటరెడ్డి మెమోరియల్ జట్టు 29-27, 29-16 స్కోరుతో చిక్కపాడు ఫ్రెండ్సును ఓడించారు.

మే 3 వ తేదిని నాగులపల్లి రెడ్ బ్రదర్స్ 29-14 17-29, 29 26 స్కోరుతో మామిడూరు వెంకటేశ్వర ఫ్రెండ్సును; మలకపల్లి ఫ్రెండ్స్ యూనియన్ 20-29, 29-16, 29-2 స్కోరుతో తణుకు స్పోర్ట్సుమన్ సంఘం 'సి' జట్టును; నాగులపల్లి రెడ్డి బ్రదర్స్ 29-19, 29-15 స్కోరుతో మలకపల్లి ఫ్రెండ్స్ యూనియన్‌ను ఓడించారు.

మే 4 వ తేదీని కాకినాడ మల్లయ్య ఫ్రెండ్స్ 29-5, 29-16 స్కోరుతో నాగులపల్లి రెడ్డి బ్రదర్స్‌ను; కొవ్వూరు లిటరరీక్లబ్ జట్టు 29-6, 29-6 స్కోరుతో కొత్తపులపల్లి 'ఎక్స్' జట్టును; పాలకొల్లు జాలీబాడ్మింటన్ జట్టు 29-3, 29-15 స్కోరుతో తణుకు ఫ్రెండ్స్ యూనియన్ 'ఎ'ను; కాకినాడ జయశ్రీక్లబ్ జట్టు 29-6, 29-18 స్కోరుతో తణుకు జాలీ బ్లూ ఫ్రెండ్సును; తెనాలి ఎ. వి. సుబ్బారావు, హార్ట్‌నర్స్ 29-11, 99-2 స్కోరుతో పెనుగొండ వెంకటరెడ్డి మెమోరియల్‌ను; తణుకు స్పోర్ట్సుమన్ సంఘం 'బి' జట్టు 29 20, 28-29, 29-15 స్కోరుతో తుంగభద్ర టి. బి. ఆర్. డాం జట్టును; పెనుగొండ ఫ్రెండ్స్ యూనియన్ జట్టు 22 29, 29-16, 29 15, స్కోరుతో బందరు చిన్నా మెమోరియల్‌ను; తణుకు స్పోర్ట్సుమన్ సంఘం 'ఎ' జట్టు 18-29, 29-13, 29-19 స్కోరుతో తాడేపల్లి గూడెం న్యూ ఫ్రెండ్స్‌ను ఓడించారు.

మే 5 వ తేదీని పాలకొల్లు జాలీ బాడ్మింటన్ క్లబ్ జట్టు 17-29, 29-18, 292-0 స్కోరుతో తణుకుస్పోర్ట్సుమన్ సంఘం 'బి' జట్టు 29-13, 29-15 స్కోరుతో పెనుగొండ ఫ్రెండ్స్ యూనియన్‌ను; కొవ్వూరు లిటరరీక్లబ్ జట్టు 29-14, 29-28 స్కోరుతో కాకినాడ జయశ్రీక్లబ్‌ను; కాకినాడ మల్లయ్య ఫ్రెండ్స్ 29-17, 29-12 స్కోరుతో తెనాలి ఎ. వి. సుబ్బారావు, హార్ట్‌నర్స్‌ను ఓడించారు.

మే 6 వ తేదీని కాకినాడ మల్లయ్య ఫ్రెండ్స్ 29-16, 29-13 స్కోరుతో తణుకు స్పోర్ట్సుమన్ సంఘం 'బి'ని; పాలకొల్లు జాలీబాడ్మింటన్ క్లబ్ జట్టు 29-12, 28-29, 29 28 స్కోరుతో కొవ్వూరు లిటరరీక్లబ్‌ను ఓడించారు.

ఒడిశాలో క్రికెట్ పోటీ

బందరు, మే 4: ఇక్కడి హిందూ కళాశాల మైదానంలో క్రిందటి ఆదివారం జరిగిన క్రికెట్ పోటీలో బందరు బ్లూస్‌జట్టు ఆరువికెట్ల తేడాతో సి. సి. క్లబ్‌ను ఓడించారు.

స్కోరు వివరాలు: బందరు బ్లూస్—4 వికెట్లకు 113 (వి. వి. రావు 44, అన్సారీ 32 నాట్ అవుటు, శోభినాద్రి 37 పరుగులకు 4).

సి. సి. క్లబ్—49 (రంగప్ప 23; ఆర్. కె. ప్రసాద్ 15 పరుగులకు 4, అన్సారీ 20 పరుగులకు 3, ఎ. కె. కుమార్ 7 పరుగులకు 3). (స్వ. వి.)

తెలంగాణా ఆంధ్రోద్యమాలకు నరసింహారావు బహుముఖ సేవ

చిత్రపటాన్ని ఆవిష్కరిస్తూ శ్రీయుతులు రంగారెడ్డి, మాడపాటి ప్రభృతుల జోహార్లు

హైదరాబాదు, మే 5: తెలంగాణా ఆంధ్రోద్యమంలోను, గ్రంథాలయోద్యమంలోనూ, స్త్రీ సముద్ధరణ కార్యక్రమంలోను ఇతోధికంగా కృషిచేసిన తెలంగాణా ఆంధ్రప్రముఖులు, తెలంగాణా ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు మాజీ కార్యాలయ కార్యదర్శి, శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్రభాషానిలయం మాజీ అధ్యక్షులు కీ॥శే॥ శ్రీ వడ్లకొండ నరసింహారావుగారి చిత్రపటాన్ని ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ మంత్రి శ్రీ కొండావెంకటరంగారెడ్డి నిన్న ఆలయం ఆవరణలో ఆవిష్కరించారు.

ఈ సందర్భంలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ శ్రీ రంగారెడ్డి ఇల్లా అన్నారు: "ఆ నాటి తెలంగాణాలో వున్న ప్రజాహితసంస్థలన్నింటిలో నరసింహారావుగారికి ఏదో ఒకటి విశిష్టమైన సంబంధం వుండేది. తాము తలిచిన పనిని పట్టుదలతో నిర్వహించే శక్తి వారిది. ఏ సంస్థలోగాని డబ్బుదుర్వినియోగమైనా లేక నిర్లక్ష్యంగా వెచ్చించబడినా వారు అట్టివారిపై కఠినంగా వ్యవహరించేవారు. ఈ విషయంలో వారికి శక్తిగలదని ఆ విషయంలో వారికి నిపుణత లేదని చెప్పడం కష్టం."

"నరసింహారావుగారు తెలుగుఇంగ్లీషు భాషలలో పండితులు. వ్యవసాయ శాఖలో వారు ఉద్యోగిగావున్నప్పుడు న్యాయవాదిగ వాకు కొంతవరకు ఆ శాఖతో కొన్నిపనులుండేవి. ఏ పని కావలసివచ్చినా పెద్ద ఉద్యోగులు చిన్న ఉద్యోగులు నరసింహారావుగారి దిశచూడటం నేను ఎరుగుదును."

"ఉపకారవేతనం తీసుకున్న తరువాతి నేను రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడుగా వున్న రోజుల్లో వారుకార్యాలయ కార్యదర్శి పదవి నిర్వహించారు. ప్రభుత్వ సంస్థను నిర్వహించినట్లుగానే లోపాలన్నీ పరిష్కారి కార్యాల కార్యక్రమము చేసివారు. వారి మరణం తెలుగు సంస్థనన్నింటికీ తీరని నష్టం కలిగించింది. వారి కృషిని ఈ నాటి నిర్వాహకుల కృషితోపోల్చి చూస్తే చాల అంతరం కనిపిస్తూ వుంటుంది.

ఆంధ్రప్రదేశ్ శాసనపరిషత్తు అధ్యక్షులు శ్రీ మాడపాటి హనుమంతరావు మాట్లాడుతూ ఇల్లా అన్నారు:

"నరసింహారావుగారి ఆ సాధారణ శక్తి, నిస్వార్థసేవ నిరుపమానమైనవి. వారు నాకు విద్యార్థి దశనుంచి సుపరిచితులు: తెలంగాణలో ఆంధ్రసంస్థల కార్యక్రమాలలో బహుముఖంగా కృషిచేశారు. ఈ గ్రంథాలయ కార్యదర్శిగ పనిచేసి నిరుపమానమైన అభివృద్ధి సాధించారు. అనేకమైన సంస్కరణలను వారు ఇక్కడ ప్రవేశపెట్టారు. అంగులో స్త్రీలను ప్రోత్సహించి వారికి ఇక్కడ అన్ని అవకాశాలు కల్పించటం ఒకటి."

"నరసింహారావుగారివంటి కార్యకర్తలు వెనుకవుండి కృషిచేస్తూవుంటే వారంటివారికి కీర్తిప్రతిష్ఠలుఅనవసరంగా లభించాయి.

వారాయణగూడా బాలికోన్నతి పాఠశాలను అభివృద్ధి చేయడంతో వారి కృషి ఎన్నతగినది. ఆంధ్రసంస్థలు అన్నింటి వెనుకవుండి, సంస్థల ఆర్థిక వ్యవహారాల పరిదిద్దుతూ క్రమశిక్షణ ప్రోత్సహించే వ్యక్తి ఆయన. ఆ నాడు ప్రభుత్వ ఉద్యోగములో వుండిగూడా ప్రజాహిత కార్యక్రమాలలో పాల్గొనడం ఎంత సాహసోపేతమైన విషయమో అందరికీ తెలిసిందే."

శాసన సభ్యులాలు శ్రీమతి యల్లా ప్రగడ సీతాకుమారి శ్రీ నరసింహారావు నిస్వార్థసేవను కొనియాడారు.

డా॥ రామరాజు వందనసమర్పణ చేశారు.

ఆత్మకూరు ఉప ఎన్నికదానా

శ్రీ మురహరిరావుతో టిబ్యూనల్ ఏర్పాటు

హైదరాబాదు, మే 9: ఆత్మకూరు నియోజక వర్గంనుండి ఆంధ్రప్రదేశ్ శాసనసభకు శ్రీ ఆనం సంజీవరెడ్డి ఎన్నికను సవాలుచేస్తూ శ్రీ జి. సి. కొండయ్య పెట్టకున్న ఎన్నికదరఖాస్తు విచారణకు ఎన్నికల కమిషన్ జిల్లా సెషన్సుజడ్జి శ్రీ మురహరిరావుతో ఒకఎన్నిక ట్రిబ్యూనల్‌ను ఏర్పాటు చేశారు. విచారణ నెల్లూరులో జరుగుతుంది.

టినోపాల్ మెరిసే తెల్లబట్టలకోసం

SISTA S-SG-81

ఎగబాగుతున్న ఈవక్ర రేఖను ఏనిగూఢ రహస్యమూ మరుగు పరుచుటలేదు



ఇది కేవలం 6 సూక్ష్మ హేతువులుగల విషయం

1. ధ్వనిచేయని వంకాలు రెండు కొనల వద్దను బాల్ బేరింగుల అమర్చుగలవి.
2. కేంద్ర రాష్ట్రీయ ప్రభుత్వాలకు ఎల్లప్పుడూ సరఫరా చేయబడుచున్నవి.
3. ఉత్పత్తిలో ప్రతిదశయందు శ్రేష్ఠత విషయమై తీవ్రమైన శోధన.
4. పూర్తిగా ఒకధాతిస్థానే మరొకటి అమర్చదగిన భాగాలు. శ్రేష్ఠమైన సామగ్రితో తయారు చేయబడినవి.
5. పూర్తిగా మూయబడిన మోటార్లు.
6. సాధారణంగా, బ్రిటిష్ మరియు తదితర ప్రమాణ వర్ధనులకు అనుగుణమైనవి.

Kassels airmaster
కాస్సెల్స్ ఏర్‌మాస్టర్
అమలునందున్న అత్యుత్తమ వంకా
మార్‌వెల్ ఎలెక్‌ట్రికల్స్ (ఇండియా) లి.
పో. బా. 156, న్యూ ఢిల్లీ
పేకటిం: పూనా మరియు ఢిల్లీ
పోర్ట్ పెర్లింగ్ ఏజెంట్లు: రేడియో లాంప్ వర్క్సు లి.
బొంబాయి. కలకత్తా. ఢిల్లీ. మద్రాస్. కాన్పూర్. బెంగుళూరు. పాట్నా. ఇండోర్. వార్తా. గౌహతి

నేను గెలుపు "గోల్" కొట్టాను

బోర్న్-వీటాకు ధన్యవాదాలు

నేను చాలా బలహీనంగా వుండె వాడను. గనుక బడిలో నా సహపాఠులు నన్ను పరిహసించేవారు. ఆసమయంలో ప్రతీ రోజూ బోర్న్-వీటా త్రాగమని మా డాక్టరుగారు నాకు సలహా యిచ్చారు. అట్లు చేయుటవల్ల నేను బలంగా వుంటున్నాను. ఆతరువాత నేను బడియందలి బింతాట జట్టులోచేరి దానికి క్యాప్టెన్ అయ్యాను. మేము ఆడిన పోటీ ఆటలన్నిటి లోనూ గెలుపొందాము. మా కుటుంబములో అందరమూ ప్రతీ రోజూ బోర్న్-వీటా త్రాగుతాము. బలము, శక్తి, రోసం బోర్న్-వీటా పేపించండి.



ఇవి తెలుసుకోవటం మంచిది

సంసార జీవితం అనుభవించుచు కూడ, ఆపరేషను మందులు లేకుండా సిల్లలు పుట్టకుండా చేసుకోవడానికి సవినమైన 21 మార్గాలు 'సంతానము' అనే తెలుగు పుస్తకంలో వున్నాయి. అవసరం లేనపుడు గర్భం రాకుండా చేసే మార్గాలు, అసలు సంతానమే లేనివారికి అంగుకు కారణాలు, కలిగే మార్గాలు, సుఖప్రసవానికి గర్భిణీ స్త్రీలు ముందుగా తీసుకోవలసిన జాగ్రత్తలు, పసిపిల్లలను పుష్టిగా, ఆరోగ్యంగా ఎక్కువ ఖర్చు లేకుండా పెంచే మార్గాలు. అవుసరమైనచోట్ల బొమ్మలతో సహా ఎ. ఎస్. మూర్తి, యం. ఎ. వారు 'సంతానం' అనే పుస్తకంలో వ్రాశారు. అనేక సంసార సమస్యలను తీర్చగల అపూర్వ గ్రంథం. మీరు చదివి తీరవలసిన పుస్తకం. ఇది క్రిందిచోట్లే దొరుకును. మూర్తి & వినాయకం 83, పీటర్సురోడ్డు, మద్రాసు-14 కు ఉత్తరం వ్రాసినే వి. పి. ఖర్చుతోసహా రు. 8-50 లకు మీకు కూడ ఒక పుస్తకం వెంటనే పోస్టు ద్వారా పంపబడును.

నేడే చూడండి!
వరలక్ష్మి పిక్చర్సువారి
వీరభాస్కరుడు
రేలంగి. రాజనాల. కే.వి.యస్. శర్మ. బాలకృష్ణ. వేకటి
ఉదయకుమార్. యస్.వరలక్ష్మి. కన్నాంబ.
సూర్యకాంతం. సూర్యకళ.
HRISHNA

కొద్దిగా ధరల పెరుగుదల
లోమా

ముడిసరకుల ధరలు పెరుగుటవలన, మేము విధి లేక 'లోమా' ధరలను యీ క్రింద వివరించిన ప్రకారం పెంచవలసి వచ్చినదని తెలుపుటకు విచారించుచున్నాము.

లోమా	పెద్ద పీసా ... రు. 5-50 చిన్న పీసా ... రు. 2-00 (స్థానికపన్నులు కాకుండా)

ఎం. ఎం. ఖంభట్‌వాలా,
అహమ్మదాబాద్-1.
GUJARAT

Printed and Published for Nageswara Rao Estates (private) Ltd by S Radha Krishna, at the Andhra Patrika Press 6 & 7 Thambu Chetty St. Madras 1 Editor: S. Sambhu Prasad Phone: Madras 2544 & 21747; Hyderabad 5703.

ఆకాశవాణి

మంగళవారం, మే 12

హైదరాబాద్-ఎ
(405.4 మీటర్లు)

ఉ॥ 6-0 సుప్రభాత్ 6-35 కార్యక్రమ వివరణ 6-40 భక్తిరంజని 7 తె. వా. 7-15 కర్రా ఉమామహేశ్వరరావు (విజయవాడనుండి రిలే) 7-45 సంగీత శిక్షణ 8 ఆం. వా. 8-15 హిం. వా. 8-30 హిందూస్థానీ సంగీతపాఠం.

మ॥ 12-30 ప్రభావతీముస్రిఫ్ 1 కా. కార్యక్రమం 1-30 పి. చెల్లప్ప 1-50 తె. వా. 2 వయొలిన్: నిలయవిద్వాంసుడు 2-10 ఉ. వా. 2-20 బి వలె.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 కన్నడ కార్యక్రమం 7 తె. వా. 7-15 మరాటీ కార్యక్రమం 7-30 'సాహిత్యవందని' (విజయవాడనుండి రిలే) 7-45 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ) 7-50 యోజనాకి ప్రగతీ హిందీ ప్రసంగం. హరిశ్చంద్ర హెడా. 8 శ్రోతలుకోరిన పాటలు 8.30 పి. చెల్లప్ప 9 ఆం. వా. 9-15 ఉ. వా. 9-30 భారత జాతికా మహాన్: సంఘటన్ హిందీరూపకం 10 ప్రభావతీముస్రిఫ్: రాగ్ శ్యామ్ కల్యాణ్ 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

హైదరాబాద్-బి
(42.02 మీటర్లు)

ఉ॥ 6-30 ఎవలె
(30.86 మీటర్లు)

12-30 ఎ వలె 2-10 వయొలిన్: నిలయవిద్వాంసుడు.
(60.14 మీటర్లు)

సా॥ 6 ఎ వలె 6-15 గ్రా. కార్యక్రమం 7 తె. వా. 7-15 గ్రా. కార్యక్రమం 7-30 ఎ వలె 7-45 వాద్యగోష్ఠి నిలయవిద్వాంసులు 8 ఎ వలె 9-15 శాస్త్రీయసంగీతం 9-30 ఎ వలె 10 30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ
(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 సుభోదయం 6-40 భక్తిరంజని 7 తె. వా. 7-15 కర్రా ఉమామహేశ్వరరావు 7-45 సంగీత శిక్షణ 8 ఆం. వా 8.15 హిం. వా.

మ॥ 12-30 టి. ఎస్. త్యాగరాజన్ 1 కార్మికుల కార్యక్రమం (హైదరాబాదునుండి రిలే) 1-40 లలిత సంగీతం 1-50 తె. వా. 2 వాతావరణ సూచన.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వా. 6-15 గ్రా. కార్యక్రమం 7 తె. వా. 7-15 గ్రా. కార్యక్రమం 7-30 సాహిత్యవందని 7-45 సంప్రదాయ దేవాలయ సంగీతము; భక్తి మేళం 8 సుగంధారామన్, శకుంతలా రామన్ 8-30 పిల్లల పాటలు 8-40 ఫీల్మ్ సంగీతం 9 ఆం. వా. 9-15 జానపదులు: నిలయవిద్వాంసుడు 9-30 ఎ. వి. ఆర్. వాద్యబృందం 10 కర్రా ఉమామహేశ్వరరావు 10-30 వాతావరణ సూచన ప్రసారసమాప్తి.

మద్రాస్-ఎ
(319.1 మీటర్లు)

ఉ॥ 6-55 మంగళగానం 7 తుదిప్పాడల్ గళ్ 7-10 నేటి కార్యక్రమ వివరణ (తమిళం) 7-15 తె. వా. 7-30 శంకర జయంతి: ప్రత్యేక కార్యక్రమం 8 మధురగీతం.

మ॥ 1 తుదిప్పాడల్ గళ్ 1-15 వాద్యగోష్ఠి 1-30 గానమంజరి 1-40 హిం. వా. 1-50 గీతమంజరి 2 తె. వా.

సా॥ 5-30 పి. విశ్వనాథరావు: వేణువు 6-05 ప్రాంతీయ శెయిరిగల్ (తిరుచ్చినుండి రిలే) 7-15 తె. వా. 7-30 చిత్రగానం 7-45 వయొలిన్ యుగళం 9 సంగీతమాల డి. కె. పట్టమ్మాళ్ 9-15 హిందీ పాఠం (తెలుగు) 9-30 తిరుచ్చి వలె 9-50 (తిరుచ్చినుండి రిలే) 10 సంగీతామృతం 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)
(311.3 41.32 మీటర్లు)

ఉ॥ 6-55 ఎవలె 7. తె. వా; 7-15 సంగీతమంజరి 7-30 ఎవలె 8. ఆం. వా;
(311.3, 31.28 మీటర్లు)

మ॥ 12. కా. కార్యక్రమనం (తమిళము) 1. ఎవలె 1-30 ఆం. వా; 1-40 గీతమంజరి 1-50 తె. వా; 2. లలిత సంగీతం.
(311.3, 60.98 మీటర్లు)

సా॥5-30 పాశ్చాత్య సంగీతం 5-50 స్థానిక ప్రకటనలు, వాణిజ్యవార్తలు (ఆంగ్లం) 6. ఆం. వా; 6-05 ఎవలె 6-15 ఎస్. జానాంబాళ్ 7. తె. వా; 7-15 వీణ, క్లారినెట్: నిలయవిద్వాంసులు 7-30 తిరుచ్చివలె 7-45 ఎవలె 9. ఆం వా; 9-15 నాటిక (తమిళం) 9-30 ఎ ఐ ఆర్ వాద్యబృందం (విజయవాడనుండి రిలే), 10 ఎవలె 10-30 ప్రసార సమాప్తి.